WWW.TELUGUJYOTHIDAILY.IN
www.epapertelugujyothidaily.in
PRGI NO TGTEL/25/A2223

# తెలుగు జ్యోతి

అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న తెలుగు జ్యోతి న్యూస్ తెలుగు నపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. కలిగినవారు సంప్రంచగలరు

సెల్ : 97009 59506

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి: 02 | సంచిక: 53 | ఎడిటర్ : దువ్వల శేఖర్ యాదవ్ | సోమవారం 29 జూన్ 2026 | పేజీలు : 6 | వెల : 4-00

PUBLISHED FROM : HYDERABAD, CIRCULATED TO HYDERABAD, WARANGAL,NALGONDA, KHAMMAM,RANGAREDDY, KARIMNAGAR, AMARAVATI,KADAPA,SRIKAKULAM

## కేంద్ర మంత్రివర్గ విస్తరణకు రంగం సిద్ధం!



- మోదీ కేబినెట్‌లో మార్పులు–చోటు దక్కేది ఎవరికి?
- మోదీ కేబినెట్ పునర్వ్యవస్థీకరణపై పెరుగుతున్న ఊహాగానాలు
- యువ నేతలకు కీలక బాధ్యతలు అప్పగించే అవకాశం
- బంగాల్‌లో ఎంపీలకు మంత్రివర్గంలో చోటు దక్కనున్నట్లు ప్రచారం

# త్యాగం అంటే కేవలం ఎలక్షన్, సెలక్షన్, కలెక్షన్

- బీఆర్ఎస్‌పై సీఎం రేవంత్ ధ్వజం
- ఎవరు అడ్డువచ్చినా మూసీ ప్రక్షాళన ఆగదు
- కేసీఆర్ కుటుంబాన్ని ప్రజలు శాశ్వతంగా బహిష్కరించారు: సీఎం రేవంత్‌రెడ్డి
- పదవులు మాత్రం కేసీఆర్ కుటుంబం అనుభవించింది
- ఆ కుటుంబానికి మళ్లీ అధికారం కట్టబెట్టేందుకు ప్రజలు సిద్ధంగా లేరు
- పదేళ్లపాటు ఫామ్‌హౌస్‌లు కట్టుకున్నారు కానీ.. పేదల ఇళ్ల గురించి ఆలోచించలేదు



నల్గొండ

పదేళ్లు పదవులు అనుభవించి రాష్ట్రాన్ని దోచుకున్న కేసీఆర్ కుటుంబాన్ని ప్రజలు శాశ్వతంగా బహిష్కరించారని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఎంతోమంది త్యాగాలు చేసి రాష్ట్రాన్ని సాధిస్తే.. పదవులు మాత్రం కేసీఆర్ కుటుంబం అనుభవించిందని విమర్శించారు. ఆ కుటుంబానికి మళ్లీ అధికారం కట్టబెట్టేందుకు ప్రజలు సిద్ధంగా లేరన్నారు. నల్గొండలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం నాగార్జున కళాశాల మైదానంలో నిర్వహించిన బహిరంగ సభలో సీఎం మాట్లాడారు. "గ్రామగ్రామాన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తుంటే బీఆర్ఎస్ వాళ్లకు కడుపు మండుతోంది. పదేళ్లపాటు ఫామ్‌హౌస్‌లు కట్టుకున్నారు కానీ.. పేదల ఇళ్ల గురించి ఆలోచించలేదు. ఏటా రూ.16వేల కోట్లు ఖర్చు చేసి పేదలకు సన్నబియ్యం ఇస్తున్నాం. 30 నెలల్లోనే రైతుల ఖాతాల్లో రూ.1.56లక్షల కోట్లు జమ చేశాం. యూరియా సరఫరాలో కేంద్రం సహకరించకపోయినా కష్టపడి తెచ్చే ప్రయత్నం చేస్తున్నాం. ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ ఇవాళ దేశంలోనే అగ్రస్థానంలో ఉంది. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తున్నాం. 30 నెలల్లోనే 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చి చరిత్ర సృష్టించాం. దేశంలో గతంలో ఎన్నడూ జరగని - మిగతా3లో

## రాష్ట్రంలో త్వరలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం

- పశ్చిమ బెంగాల్ స్ఫూర్తితో తెలంగాణలోనూ పోరాడాలి
- భాజపా జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్
- "ప్రజాసేవ, పోరాటాల ద్వారానే రాష్ట్రంలో అధికారంలోకి రాగలం
- పార్టీని అధికారంలోకి తీసుకొస్తామని ప్రతి కార్యకర్త సంకల్పం తీసుకోవాలి
- పశ్చిమ బెంగాల్‌లో కార్యకర్తల కృషితోనే భాజపా ఘన విజయం సాధించింది



హైదరాబాద్

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా తెలంగాణలోని పార్టీ శ్రేణులు పోరాడాలని భాజపా జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ పిలుపునిచ్చారు. ప్రజాపోరాటాలు చేయాలని నేతలు, కార్యకర్తలకు సూచించారు. ఏక్ భారత్–శ్రేష్ఠ్ భారత్ లక్ష్యంగా ప్రధాని మోదీ కృషి చేస్తున్నారన్నారు. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, కామారెడ్డి, సిద్దిపేట, మెదక్, వనపర్తి, నాగర్‌కర్నూలు జిల్లా భాజపా - మిగతా3లో



## నా పిలుపుతో బంగారం కొనుగోళ్లు తగ్గించారు

- సంక్షోభం వేళ ప్రజల సహకారం ప్రశంసనీయం
- మన్ కీ బాత్ 135వ ఎపిసోడ్‌లో ప్రజల చొరవను ప్రశంసించిన ప్రధాని
- బంగారం కొనుగోళ్లు తగ్గించాలన్న పిలుపుకు ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందన్న మోదీ

## మళ్లీ భగ్గుమన్న పశ్చిమాసియా..

- అమెరికా దాడులకు ప్రతీకారంగా బహ్రెయిన్, కువైట్ లను టార్గెట్ చేసిన ఇరాన్
- కువైట్, బహ్రెయిన్‌లోని అమెరికా సైనిక స్థావరాలపై ఇరాన్ క్షిపణి దాడులు
- తమపై అమెరికా జరిపిన దాడులకు ప్రతీకారంగా ఈ చర్య చేపట్టినట్లు ఇరాన్ ప్రకటన
- ఇరు దేశాల మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం ఉల్లంఘన
- ఇరాన్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నుంచి తీవ్రమైన హెచ్చరిక



# జులై 15 నుంచి ఉద్యోగుల ఆరోగ్య పథకం



- దంపతుల్లో ఒకరి నుంచే చందా వసూలు
- వారంలో మార్గదర్శకాలు విడుదల
- దంపతుల్లో ఒకరి నుంచే చందా వసూలు
- హెల్త్‌కేర్ ట్రస్ట్ తొలి సమావేశంలో కీలక నిర్ణయాలు
- తదుపరి సమావేశంలో ప్యాకేజీ రేట్లు, హాస్పిటల్ల జాబితా

హైదరాబాద్

రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగుల ఆరోగ్య పథకం (ఈహెచ్ఎస్) జులై 15వ తేదీ నుంచి ప్రారంభం కానుంది. పథకం అమలుకు వారంలోగా సమగ్రమైన మార్గదర్శకాలు విడుదల చేయనున్నారు. ఉద్యోగుల హెల్త్‌కేర్ ట్రస్ట్(ఈహెచ్‌సీటీ) తొలి సమావేశం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణా రావు అధ్యక్షతన సెక్రటేరియట్‌లో శనివారం నిర్వహించారు. ఇందులో సభ్యులైన వివిధ శాఖల ఉన్నతాధికారులు, ఉద్యోగ, పెన్షనర్ల, ఉపాధ్యాయ సంఘం నేతలు పాల్గొన్నారు. ఉద్యోగులు, పెన్షనర్లకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలను వేగవంతం చేసిందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి - మిగతా3లో



## ముంబై మొహర్రం ఊరేగింపులో భారీ కుట్ర భగ్నం

- 15,000 మందిని చంపేందుకు యత్నం!
- నిందితుడి నుంచి 14,900 విషపూరిత క్యాప్సూల్స్ స్వాధీనం
- 15,000 మందిని చంపాలన్నదే తన లక్ష్యమని నిందితుడి వాంగ్మూలం
- నొప్పి నివారణ మందులని చెప్పి ఎలుకల మందు పంపిణీ
- సకాలంలో స్పందించి భారీ ప్రాణనష్టాన్ని నివారించిన పోలీసులు

## పోలియో చుక్కలు చిన్నారులకు రక్షణ కవచం



- రాష్ట్రవ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమం
- ఐదేళ్లలోపు వయసున్న పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేస్తున్న సిబ్బంది
- తల్లిదండ్రులు బాధ్యతగా పిల్లలకు చుక్కల మందు వేయించాలని సూచన
- వేయించలేకపోతే ఇవాళ, రేపు వేయించవచ్చని అధికారుల వెల్లడి

హైదరాబాద్

రాష్ట్రవ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమం ప్రారంభమైంది. అప్పుడే పుట్టిన పసికందు దగ్గర నుంచి 5 ఏళ్లలోపు ఉన్న ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్నారు. పల్స్ పోలియో కార్యక్రమంలో తల్లిదండ్రులందరూ భాగస్వామ్యులై - మిగతా3లో

## సౌదీలో ఘోర ప్రమాదం..

- హెలికాప్టర్ కుప్పకూలి 14 మంది దుర్మరణం
- సౌదీ అరేబియాలో కుప్పకూలిన అరామ్కో హెలికాప్టర్
- ప్రమాదంలో 14 మంది సౌదీ పౌరులు మృతి
- రస్ తనూరా తీరంలో ఆదివారం ఉదయం ఈ ఘటన
- ప్రమాద కారణాలపై సౌదీ ప్రభుత్వం దర్యాప్తునకు ఆదేశం
- మృతుల కుటుంబాలకు ఇంధన మంత్రిత్వ శాఖ సంతాపం



# 'మన్ భూమి కన్స్ట్రక్షన్స్ అక్రమ నిర్మాణాలు వెంటనే ఆపాలి':కైలాస్ హిల్స్ వాసులు

**ధర్నాలో పాల్గొన్న సుమారు 200 మంది..!**
**జీహెచ్ఎంసీ, టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం..!**
**సమస్య పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరిక..!**

తెలుగు జ్యోతి న్యూస్ మహాదేవపురం : జూన్ 28






కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని మహాదేవపురం డివిజన్‌లోని కైలాస్ హిల్స్ కాలనీ వాసులు ఆదివారం భారీ ధర్నా నిర్వహించారు. సుమారు 200 మంది కాలనీవాసులు ఈ ఆందోళనలో పాల్గొని, తమ కాలనీకి చెందిన 30 అడుగుల సీసీ రోడ్డును ఆక్రమిస్తూ మన్ భూమి కన్స్ట్రక్షన్స్ అక్రమ నిర్మాణాలు చేపడుతోందని ఆరోపించారు. వెంటనే ఆ నిర్మాణాలను నిలిపివేసి రోడ్డును ఆక్రమణల నుంచి విముక్తి చేయాలని వారు డిమాండ్ చేశారు.కాలనీవాసుల కథనం ప్రకారం, ఈ అంశంపై పలుమార్లు జీహెచ్ఎంసీ, టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కైలాస్ హిల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సంజేష్ రెడ్డి మాట్లాడుతూ, 30 అడుగుల సీసీ రోడ్డుపై జరుగుతున్న ఆక్రమణలను వెంటనే తొలగించి కాలనీవాసులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించాలని, లేనిపక్షంలో మరింత పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కాలనీవాసుల సమస్యలను గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను కోరారు.

# కాలనీవాసుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ

**బాలాజీ లేఔట్‌లో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పర్యటన**

తెలుగు జ్యోతి న్యూస్ గాజుల రామారాం :జూన్ 28



కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ఆదివారం గాజులరామారం సర్కిల్ పరిధిలోని బాలాజీ లేఔట్‌లో పర్యటించి కాలనీవాసులు ఎదుర్కొంటున్న మౌలిక వసతుల సమస్యలను పరిశీలించారు. కాలనీలో పర్యటిస్తూ అంతర్గత సీసీ రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి సరఫరా తదితర సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులతో మాట్లాడిన కూన శ్రీశైలం గౌడ్, వారి సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి మరియు ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లి, వీలైనంత త్వరగా పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఓక్షిత కాలనీ అసోసియేషన్ సభ్యులు కాలనీలో నెలకొన్న వివిధ సమస్యలను వివరిస్తూ మాజీ ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకునేలా ప్రయత్నిస్తానని కూన శ్రీశైలం గౌడ్ వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు బుచ్చి రెడ్డితో పాటు కాలనీవాసులు అంజన్న, శ్రీనివాస్, వెంకట అప్పన్న, వెంకటరెడ్డి, శేఖర్, కృష్ణ, వెంకట్ కుమార్, ఇంద్రసేనారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సురప రాజు, అనిల్, సలీం తదితరులు పాల్గొన్నారు.

## రరవీంద్రభారతిలో ఘనంగా హెలెన్ కిల్లర్ 147వ జయంతి వేడుకలు



తెలుగు జ్యోతి హైదరాబాద్, జూన్ 28:

ప్రపంచ ప్రఖ్యాత దివ్యాంగుల హక్కుల ఉద్యమకారిణి, రచయిత్రి, విద్యావేత్త హెలెన్ కిల్లర్ 147వ జయంతి వేడుకలు హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఫ్రెండ్లీ ఎన్విరాన్మెంట్ ఫర్ ది డిజేబుల్డ్ మరియు డాట్ రైస్ ఫౌండేషన్ మరియు అమ్మ జ్యోతి ఫౌండేషన్) సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా హెలెన్ కిల్లర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, ఆమె జీవితం, పోరాటం, దివ్యాంగుల హక్కుల కోసం చేసిన సేవలను స్మరించుకున్నారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో పలువురు వక్తలు మాట్లాడుతూ, శారీరక వైకల్యం మనిషి విజయానికి అడ్డంకి కాదని, హెలెన్ కిల్లర్ జీవితం నేటికీ ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందికి స్ఫూర్తిగా నిలుస్తోందని పేర్కొన్నారు. విద్య, ఆత్మవిశ్వాసం, పట్టుదల, సమాన అవకాశాలు ఉంటే దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించగలరని వారు అన్నారు. దివ్యాంగుల పట్ల సమాజంలో సానుకూల దృక్పథం పెంపొందించాలని, అందరికీ అందుబాటులో ఉండే వాతావరణాన్ని కల్పించడం ప్రభుత్వాలు, సంస్థలు, సమాజం ఉమ్మడి బాధ్యత అని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్లీ ఎన్విరాన్మెంట్ ఫర్ ది డిజేబుల్ చైర్మన్ గంగారం , జనరల్ సెక్రెటరీ చెరుకు నాగభూషణం డాట్ రైజ్ ఫౌండేషన్ స్థాపకులు డాక్టర్ కే శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యక్షులు గోపాల్ విద్యాలయాళ దివ్యాంగుల పోరం రాష్ట్ర అధ్యక్షులు అశోక్ ఉపాధ్యక్షులు మారవేణి చంద్రశేఖర్ యాదవ్ మధు శ్రీ నబి సైదులు దివ్యాంగుల సంక్షేమం కోసం సేవలందిస్తున్న సామాజిక కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వివిధ దివ్యాంగుల సంఘాల నాయకులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో దివ్యాంగులు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో హెలెన్ కిల్లర్ ఆశయాలను కొనసాగిస్తూ దివ్యాంగుల విద్య, ఉపాధి, హక్కులు, గౌరవప్రదమైన జీవితం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

## గృహా ప్రవేశంలో పాల్గొన్న మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్

తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 28



నందిగామ మండల పరిధిలోని బండోని గూడా గ్రామంలో జలగూడెం కుమార్ నూతన గృహా ప్రవేశంలో పాల్గొన్న ఉమ్మడి మండలలా మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ బుగ్గొని గూడ గ్రామ సర్పంచ్ బుగ్గ సాలయ్య, ఉపసర్పంచ్ అనిల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పసుల బుచయ్య, బండ అశోక్, బుగ్గ కుమార్, కూతురు పండు, వార్డు సభ్యులు శ్రీశైలం, సంజీవ్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## తెలుగు జ్యోతి జూన్ 28 హైద్రాబాద్ డాక్టర్ హెలెన్ కిల్లర్ అవార్డు పురస్కారం అందుకున్న మారవేణి చంద్రశేఖర్ యాదవ్



**తేదీ: 27-06-2026** రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించిన హెలెన్ కిల్లర్ 147వ జయంతి సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ దివ్యంగ విద్యార్థి నాయకుడు విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు మారవేణి చంద్రశేఖర్ యాదవ్ గారికి , ఫ్రెండ్లీ ఎన్విరాన్మెంట్ ఫర్ ది డిసేబుల్డ్ చైర్మన్ గంగారం సార్గా రు మరియు డాట్ రైజ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ కే. శ్రీనివాస్ రెడ్డి సార్ గారి చేతుల మీదుగా డాక్టర్ హెలెన్ కిల్లర్ అవార్డు పురస్కారం అందుకోవడం నాకు ఎంతో గౌరవంగా, ఆనందంగా ఉంది. ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని నాకు ప్రదానం చేసిన గంగారం సార్గా రికి, డాక్టర్ కే. శ్రీనివాస్ రెడ్డి సార్ గారికి , కార్యక్రమ నిర్వాహకులకు ఫ్రెండ్లీ ఎన్విరాన్మెంట్ ఫర్ ది డిజేబుల్ జనరల్ సెక్రటరీ నాగభూషణం సార్ మరియు విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సందర్భంగా నన్ను అభినందించిన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ అవార్డు నా బాధ్యతను మరింత పెంపొందించి . దివ్యాంగుల హక్కులు, సంక్షేమం, సాధికారత కోసం, సామాజిక కార్యక్రమాలు మరెన్నో చేయాలని మరింత అంకితభావంతో సేవ చేయడానికి ఇది నాకు స్ఫూర్తినిస్తుంది. అని చంద్రశేఖర్ యాదవ్ ఈ సందర్భంగా తెలియజేశారు

## ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డికి వివాహ పత్రిక అందజేస్తున్న కొత్తూరు మోర జనార్ధన్ రెడ్డి, మొర్ర శంకర్ రెడ్డి

తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 28



కొత్తూరు మున్సిపాలిటీ గ్రామానికి చెందిన మొర్ర శంకర్ రెడ్డి తన కుమారుడి వివాహానికి ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి వధూవరులకు ముందస్తుగా శుభాకాంక్షలు తెలియజేస్తూ, వివాహ వేడుక విజయవంతంగా జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, తాజా మాజీ కౌన్సిలర్ మాదారం నరసింహ గౌడ్, తాజా మాజీ కౌన్సిలర్ అనిత శ్రీనివాస్ గౌడ్, తాజా మాజీ కౌన్సిలర్ సోమ్లా నాయక్, మాజీ ఎంపిటిసి మాదారం అనురాధ కృష్ణ గౌడ్, టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మొర్ర జనార్దన్ రెడ్డి, ఉట్ పల్లి నరసింహ గౌడ్ యువ నాయకులు శివ చారి, గణేష్ గౌడ్, ఎలక్ట్రిషన్ బాలు గౌడ్, మాసుల నరేందర్, తదితరులు పాల్గొన్నారు. (రిపోర్టర్ బంటారం బాలరాజు గౌడ్)

## పటాన్చెరులో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం.. చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన బీజేపీ నేత బలరాం



పటాన్చెరు, జూన్ 28: తెలుగు జ్యోతి రిపోర్టర్ మన్నే ప్రసాద్

పటాన్చెరు నియోజకవర్గంలోని రామచంద్రపురం సాయి నగర్ కాలనీలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో బీజేపీ సంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యుడు, శ్రీ బాలాజీ ఫౌండేషన్ చైర్మన్ బలరాం పాల్గొని ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా బలరాం మాట్లాడుతూ, పోలియో నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. ఐదేళ్లలోపు ఉన్న ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. చిన్నారుల ఆరోగ్య రక్షణలో పల్స్ పోలియో కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. భారతదేశాన్ని పూర్తిస్థాయి పోలియో రహిత దేశంగా కొనసాగించాలంటే ప్రజలందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని, ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలకు దూరం కాకుండా చూడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తుకారాం, శ్రీశైలం, విజయ్, సతీష్‌తో పాటు వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి: వీరారెడ్డి నరేందర్ రెడ్డి



తెలుగు జ్యోతి న్యూస్ జీడిమెట్ల :జూన్ 28

జీడిమెట్ల 132వ డివిజన్ పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వీరారెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొని ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేయిస్తున్న వైద్య సిబ్బందిని అభినందించి, తల్లిదండ్రులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వీరారెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, "పోలియో రహిత సమాజ నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యత. ఐదేళ్లలోపు ఉన్న ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి. జూలై 1వ తేదీ వరకు ఈ కార్యక్రమం కొనసాగనున్నందున తల్లిదండ్రులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించి ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు బాటలు వేయాలి" అని పిలుపునిచ్చారు. పోలియో నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని పేర్కొన్న ఆయన, ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించి వ్యాధిని శాశ్వతంగా నిర్మూలించేందుకు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మాచవరం ప్రవీణ్ కుమార్ గారికి ఎక్సలెన్స్ ఇన్ కార్పొరేట్ కమ్యూనికేషన్ అండ్ బ్రాండింగ్ లీడర్షిప్ అవార్డు




తెలుగు జ్యోతి హైద్రాబాద్ జూన్ 28

ఇన్స్పైడ్ సక్సెస్ మీడియా వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రైడ్ ఆఫ్ సదరన్ ఇండియా అవార్డ్స్ 2026లో మాచవరం ప్రవీణ్ కుమార్ కి ఎక్సలెన్స్ ఇన్ కార్పొరేట్ కమ్యూనికేషన్ అండ్ బ్రాండింగ్ లీడర్షిప్ అవార్డు, ప్రముఖ నటి మాజీ రాజ్యసభ సభ్యురాలు జయప్రద చేతులమీదుగా అవార్డు అందుకోవడం జరిగింది. మాచవరం ప్రవీణ్ కుమార్ గత 30 సంవత్సరాలుగా అటు బిజినెస్ రంగంలో ఇటు ఐటీ రంగంలో వివిధ హోదాల్లో రాణిస్తున్నారు. ప్రస్తుతం కోర్ ట్రాక్టర్ ఐ.టి. ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థకి వైస్ ప్రెసిడెంట్ గా సేవలు అందిస్తున్నారు. శనివారం 27 జూన్ 2026న పార్క్ హోటల్ రాజ్ భవన్ రోడ్ లో జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో వీరికి కార్పొరేట్ కమ్యూనికేషన్ మరియు బ్రాండింగ్ రంగానికి చేసిన సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు ఇవ్వడం జరిగింది. మాచవరం ప్రవీణ్ కుమార్ ఇటు కార్పొరేట్ బిజినెస్ రంగాల్లోనే కాకుండా తెలుగు సినిమా రంగంలో కూడా రచయితగా మరియు గీత రచయితగా తమ ప్రతిభను చూపుతున్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు వత్తులు పాల్గొని మాచవరం ప్రవీణ్ కుమార్ కు అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు

# చర్ల గోపులారంలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం





చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్.

తెలుగు జ్యోతి న్యూస్ గోపులారం
జూన్ 28 సంగారెడ్డి ప్రతినిధి.

కొండాపూర్ మండలం చర్ల గోపులారం గ్రామంలో పంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. చింతా ప్రభాకర్ మాట్లాడుతూ ఐదేళ్ల లోపు చిన్నారులకు పల్స్ లియో చుక్కలు వేసే చేయాలని వేయించుకోవాలని తెలియజేశారు. పోలియో నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. ఐదేళ్లలోపు ఉన్న ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. చిన్నారుల ఆరోగ్య రక్షణలో పల్స్ పోలియో కార్యక్రమం కీలకపాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. భారతదేశాన్ని పూర్తిస్థాయి పోలియో రహిత దేశంగా కొనసాగించాలంటే ప్రజలందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని, ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలకు దూరం కాకుండా చూడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఉమ్మడి మెదక్ జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ కమిషన్ మాజీ డైరెక్టర్, ఎం విటల్ కొండాపూర్ మండలం ప్రజా పరిషత్ మాజీ అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, పల్లె రాందాస్ మాజీ ఎంపీటీసీ సభ్యులు, పి ప్రకాష్ మాజీ సర్పంచ్, పట్నం అనసూయ అంగన్వాడి టీచర్, డీ స్వరూప గోపులారం ఆశా వర్కర్, మల్లేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిస్టర్ మంజుల, పంచాయతీ వార్డు సభ్యులు, గుంతపల్లి నవీన్, డి సుజాత విద్యానందం, ఎం వీరమణి కిష్టయ్య. ఏ రవి,గుండు వంశీ శ్రీధర్, డి సీమోను బుచ్చయ్య, డి తదితరులు పాల్గొన్నారుమహేష్, డి ప్రసాద్, పేట ఏలియా, డీ శ్రీనివాస్, ఎం శ్రీకాంత్, గుంతపల్లి ప్రేమ్ అయ్యా, చర్ల గోపులారం యువకులు మహిళలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు. తదనంతరం అంగన్వాడీ టీచర్ పట్నం అనసూయ, బి ఎల్ వోలు, బి ఎల్ ఏ లు ఓటరు నమోదు సవరణ వారాలు అందజేశారు. ా × =. కార్యక్రమంలో పాల్గొని ఓటరు నమోదు, కార్యక్రమంలో పాల్గొనాలని తెలియజేశారు. బి ఆర్ ఎస్ నాయకులు పంచాయతీ సభ్యులు సంగారెడ్డి శాసనసభ్యుల దృష్టికి గోపులారంలో కట్టు కాలువ చానల్ నిర్మాణం కు నిధులు మంజూరు చేసి సమస్య పరిష్కరించాలని తెలియజేసినారు కోరినారు. అలాగే సిసి రోడ్ల నిర్మాణం కోసం సీసీ మురికి కాలువల నిర్మాణం కోసం, మంచినీటి సమస్య తీర్చుట కోసం నిధులు మంజూరు చేయించాలని సంగారెడ్డి ఎమ్మెల్యే ను కోరారు. ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ, గతంలో గోపులారం గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేశారని, ఈ మధ్యనే సిసి మురికి కాలువ నిర్మాణం కోసం , సీసీ రోడ్డు నిర్మాణం కోసం, 8, లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయించాలని త్వరగా పనులు పూర్తి చేయాలని కోరినారు. ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో మాట్లాడి మంచినీటి సమస్య పరిష్కరించుటకు అధికారులను, ఆదేశించానన్నారు. ఈ మధ్యనే ఇరిగేషన్ కట్టు కాలువ నిర్మాణం కోసం చర్యలు చేపట్టాలని కాలువ నిర్మాణం కోసం ఎస్టిమేట్స్ కాఫీలు సిద్ధం చేయాలని ఇరిగేషన్ అధికారులకు తెలియజేయడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ తో మాట్లాడి వాటికి నిధులు మంజూరు చేయిస్తానని తెలియజేశారు. ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులతో మాట్లాడి సుమారు 200 మీటర్ల పైప్ లైన్, మరియు నాలుగు గేట్ వాల్స్, గోపులారం గ్రామానికి ఇవ్వాలని తెలియజేశాను అన్నారు. విద్యుత్ సమస్య గురించి రైతులు కోరగా, సంబంధిత విద్యుత్ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని తెలియజేశారు. అంచలంచలుగా గోపులారం గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం, మురికి కాలువ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేస్తానన్నారు. మంచినీటి సమస్య కూడా పరిష్కరింప చేస్తానన్నారు.సంగారెడ్డి శాసనసభలు చింతా ప్రభాకర్ ను సాదరంగా ఆహ్వానించి శాలువాలతో సత్కరించినా బి ఆర్ ఎస్ నాయకులు మరియు పంచాయతీ సభ్యులు, గ్రామ ప్రజలు సత్కరించినారు.

## కొత్తూరులో మొహరం సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన తాజా మాజీ కౌన్సిలర్ మాదారం నరసింహ గౌడ్, సోమ్లా నాయక్




తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 28

మొహరం పండుగ సందర్భంగా కొత్తూరు మున్సిపల్ కేంద్రంలో ఆల్ మహమ్మదీయ మైనార్టీ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో భాగంగా అన్నదాన కార్యక్రమాన్ని తాజా మాజీ కౌన్సిలర్ మాదారం నరసింహ గౌడ్, తాజా మాజీ కౌన్సిలర్ సోమ్లా నాయక్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీకగా మొహరం పండుగను అందరూ ఐకమత్యంతో జరుపుకోవడం అభినందనీయమని అన్నారు. అన్నదానం మహాదానమని, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో సోదరభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలోమైనార్టీ నాయకులు ఎండి నవాబ్, ఎండి యాసీన్ ఎండి లతీఫ్, ఎండి హాసన్, ఎండి యాసీన్, సోహేల మజీద్, మక్బూల్, ముక్తార్, స్టార్ సద్దాం, అబిద్, లడ్డు మాస్టర్ హాజీ ముజమ్మిల్, సిరాజ్, బన్నీ, అయాన్, ఆహిల్ , తదితరులు పాల్గొన్నారు. (రిపోర్టర్ బంటారం బాలరాజు గౌడ్ )

## కృత్విక్ ఫౌండేషన్ చైర్మన్ చిగురుపల్లి వెంకటేష్(చిన్ను) కి రెడ్ క్రాస్ సొసైటీ వారిచే "అవార్డు"



కృత్విక్ ఫౌండేషన్ సేవలను గుర్తించిన "రెడ్ క్రాస్ సొసైటీ "

తెలుగు జ్యోతి న్యూస్ ఆమదాలవలస నియోజకవర్గం:

శ్రీకాకుళం జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆంధ్రప్రదేశ్ సర్వసభ్య సమావేశం లో అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమదాలవలస పూజారిపేట కు చెందిన చిగురుపల్లి. వెంకటేష్(చిన్ను ) కృత్విక్ ఫౌండేషన్ సేవలను గుర్తించి. రెడ్ క్రాస్ సొసైటీ వారిచే అవార్డు ప్రధానోత్సవం జరిగినది.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఉన్నారు. అలాగే రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ పి. జగన్మోహన్ రావు,సెక్రటరీ కె. దుర్గ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అవార్డు గ్రహీత కు వెంకటేష్ కు పలువురు ప్రశంసలు తెలియ చేసినారు..

## తెర్పోల్ గ్రామంలో డ్రైన్ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్.

తెలుగు జ్యోతి న్యూస్ 28 జూన్ సంగారెడ్డి ప్రతినిధి.



సంగారెడ్డి జిల్లా, కొండాపూర్ మండలం తెర్పోల్ గ్రామంలో ఎన్ ఆర్ జి ఎస్ నిధులతో రూపాయలు 8 లక్షల వ్యయంతో చేపట్టనున్న ఓపెన్ డ్రైన్ నిర్మాణ పనులకు సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ స్థానిక సర్పంచ్ సతీష్ తో కలిసి శంకుస్థాపన చేశారు. గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. అనంతరం అనారోగ్యంతో ఉన్న నీరడి బిక్షపతిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సతీష్ ముదిరాజ్ తో పాటు, ఉప సర్పంచ్ బి మల్లేశం, ఏం విటల్ కొండాపూర్ మండలం ప్రజా పరిషత్ మాజీ అధ్యక్షులు బి ఆర్ ఎస్ పార్టీ కొండాపూర్ మండల అధ్యక్షులు, పెద్ద గొల్ల ఆంజనేయులు సదాశివపేట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,జి మోహన్ గౌడ్ మాజీ ఎంపిటిసి సభ్యులు, పంచాయతీ సభ్యులు, బి ఆర్ ఎస్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ యువకులు, మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు, సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ను గ్రామ ప్రజలు స్వాగతం పలుకుతూ శాలువాలతో పూలమాలతో ఘనంగా సత్కరించారు. తదనంతరం తెర్పోల్ గ్రామంలో చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేశారు. తల్లిదండ్రులు ప్రతి ఒక్కరూ ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు తప్పకుండా పల్స్ పోలియో చుక్కలు వేయించాలన్నారు.

# చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన పలు గ్రామాల సర్పంచులు ప్రజాప్రతినిధులు నాయకులు


గూడూరు గ్రామ సర్పంచ్ దయానంద గుప్తా


తీగాపూర్ గ్రామ సర్పంచ్ జయప్రద జగన్మోహన్ రెడ్డి


మున్సిపల్ మాజీ చైర్మన్ లావణ్య దేవేందర్ యాదవ్,


పెంజర్ల గ్రామ సర్పంచ్ ఎర్రోళ్ల జగన్


మల్లాపూర్ గ్రామ సర్పంచ్ నరసింహ రెడ్డి,


మక్తగూడెం గ్రామ సర్పంచ్ శ్రీరాములు
ఉపసర్పంచ్ రాములు గౌడ్,

తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 28

ఐదేళ్లలోపు చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేయించే కార్యక్రమం ఆదివారం కొత్తూరు మున్సిపాలిటీ, మండలంలోని పలు గ్రామాల్లో విస్తృతంగా నిర్వహించారు. ప్రజాప్రతినిధులు స్వయంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేసి తల్లిదండ్రుల్లో అవగాహన కల్పించారు.కొత్తూరు మున్సిపాలిటీలో డాక్టర్ దీప్తి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్ పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి తల్లిదండ్రి తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ హేమాదేవేందర్, కమ్మరి జయమ్మ జనార్దన్ చారి, తాలూకా ఎస్ఎస్ఎల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కర్రల్లో సురేందర్, పెద్దిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, చింత సాయి తేజశ్వర్, గోవింద నాయక్, ఆశ వర్కర్ అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.పాత మున్సిపల్ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో తాజా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ సుమిత్ర, ఆశ వర్కర్లు జాంగిర్, నవనీత తదితరులు పాల్గొన్నారు. తీగాపూర్ గ్రామంలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ బీరంగూడ జయప్రధ జగన్మోహన్ రెడ్డి చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి ప్రారంభించారు. ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని, పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి తల్లిదండ్రులు బాధ్యతగా ముందుకు రావాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోనెల అండాలు రాజు, వార్డు సభ్యులు పబ్బే స్వర్ణలత జనార్దన్, మారావోణి శ్రీను, మామిడిపల్లి రాధికా మహేందర్తో పాటు గ్రామ ప్రజాప్రతినిధులు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

మక్తగూడ గ్రామంలో సర్పంచ్ బోకుల శ్రీరాములు ఆధ్వర్యంలో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించారు. చిన్నారుల ఆరోగ్య రక్షణకు రెండు పోలియో చుక్కలే శాశ్వత భద్రత అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాములు గౌడ్ వార్డు సభ్యులు పోకుల రాజు దయ్యాల రాజు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.మల్లాపూర్ గ్రామంలో సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డి చిన్నారులకు పోలియో చుక్కలు వేసి, ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. సమయానుసారం టీకాలు వేయించడం ద్వారా పిల్లలను అంగవైకల్యం నుంచి రక్షించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జయేందర్ రెడ్డి, పాపిరెడ్డి, కృష్ణారెడ్డి అంజిరెడ్డి పెంటారెడ్డి ఆత్మరెడ్డి ఆశ వర్కర్ నవనీత అంగన్వాడి టీచర్ సువర్ణ హేమలత తదితరులు పాల్గొన్నారు.పెంజర్ల గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. పోలియో నిర్మూలనలో ప్రతి కుటుంబం భాగస్వామ్యం కావాలని, పిల్లల ఆరోగ్య రక్షణకు తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాల్లో వార్డు సభ్యులు అ అక్కలపల్లి మాధవి, అంగన్వాడీ టీచర్ కే జ్యోతి కొల్లా లక్ష్మి, ఆశ వర్కర్ లక్ష్మమ్మ స్థానిక ప్రజాప్రతినిధులు, అంగన్వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లు, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు. గూడూరు గ్రామంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్త హాజరై చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఐదేళ్లలోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సర్పంచ్ దయానంద్ గుప్తా సూచించారు. నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు తప్పనిసరి అని తెలిపారు.చిన్నారుల ఆరోగ్య రక్షణకు పోలియో చుక్కలు కీలకమని సర్పంచ్ దయానంద్ గుప్తా వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో పి ఎస్ సి ఎస్ చైర్మన్ పద్మారావు,ఉప సర్పంచ్ మీసాల ఆరోగ్యం,గ్రామ కమిటీ అధ్యక్షుడు సిద్దు గౌడ్,వార్డ్ సభ్యులు మీసాల స్వప్న,సదానందం, మైలారం శ్రీదేవి సదానందం, గట్టు లక్ష్మీ చంద్రయ్య,పెండ్లిమడుగు అరవింద్ గౌడ్,మైలారం దేవేందర్,గుండు జ్ఞానేశ్వర్, మోడీ వినోద దర్శన్,అంగన్వాడీ టీచర్స్,ఆశ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.


మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జే సుదర్శన్ గౌడ్,
తాజా మాజీ కౌన్సిలర్ హేమ దేవేందర్ ముదిరాజ్,

# పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చిన్నారులకు పోలియో చుక్కలు పంపిణీ

రెండు చుక్కలు ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు బాట అంటూ గిరిజన సంక్షేమ సంఘం పిలుపు

తెలుగుజ్యోతి,మియాపూర్, జూన్ 28:





రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి ప్రైమరీ హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా మియాపూర్ పరిధిలోని నడిగడ్డ తండా బస్తీ దవాఖానలో చిన్నారులకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ ఇస్లావత్ వనిత, బస్తీ దవాఖాన స్టాఫ్ నర్స్ రేణుకతో కలిసి గిరిజన సంక్షేమ సంఘం కమిటీ అధ్యక్షులు సభవత్ హన్మ నాయక్, కార్యదర్శి ఇస్లావత్ దశరత్ నాయక్ పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పోలియోమైలిటిస్ అనే వైరస్ వల్ల వచ్చే ఈ అంటువ్యాధి పిల్లల్లో శాశ్వత అంగవైకల్యానికి, కొన్నిసార్లు మరణానికి కూడా దారితీస్తుందని తెలిపారు. దీనికి ప్రత్యేకంగా మందు లేకపోవడంతో నివారణే ప్రధాన మార్గమని పేర్కొన్నారు. కాబట్టి 0 నుండి 5 సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని పిలుపునిచ్చారు. పోలియో చుక్కలు పిల్లలను జీవితాంతం రక్షించడమే కాకుండా పూర్తిగా ఉచితం, సురక్షితం, నొప్పి లేనివని తెలిపారు. ఒక పిల్లవాడికి పోలియో సోకితే చుట్టుపక్కల ఉన్న ఇతర పిల్లలకు కూడా ప్రమాదం ఉండటంతో ప్రతి ఒక్కరికీ చుక్కలు వేయడం అత్యవసరమని వివరించారు. అదనపు డోసులు ఇవ్వడం ద్వారా మరింత రక్షణ లభిస్తుందని, ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని స్పష్టం చేశారు. మీ పిల్లల భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంది. రెండు చుక్కలు వేసి ఆరోగ్యవంతమైన జీవితానికి బాట వేయండిఅని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ తండా నాయకులు ఎం. రెడ్యా నాయక్, లక్ష్మణ్ నాయక్, లకపతి నాయక్, మధు, బాషా, రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు ఆరోగ్యవంతమైన భారతదేశానికి బాధ్యత







మియాపూర్‌లో పల్స్ పోలియో కార్యక్రమంలో కార్మిక నేత ముద్దంగుల తిరుపతి పాల్గొన్నారు

తెలుగుజ్యోతి,శేరిలింగంపల్లి, జూన్ 28:

శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ 240 డివిజన్ పరిధిలోని సెయింట్ రీటా హై స్కూల్‌లో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో చుక్కల కార్యక్రమంలో కార్మిక నేత ముద్దంగుల తిరుపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలియో వ్యాధి నుంచి రక్షణ ప్రతి చిన్నారి హక్కు అని, ఆరోగ్యవంతమైన భారతదేశ నిర్మాణానికి ఇది అత్యంత ముఖ్యమని అన్నారు. ఐదు సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాల్సిన అవసరం ఉందని సూచించారు. కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు తమ చిన్నారులను తీసుకువచ్చి పోలియో చుక్కలు వేయించడం సంతోషకరమని తెలిపారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి, పోలియో రహిత భారతదేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ లేబర్ సెల్ గ్రేటర్ హైదరాబాద్ జనరల్ సెక్రటరీగా ఉన్న ముద్దంగుల తిరుపతి, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి మన్నె నరేందర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రతినిధుల పేరుతో అక్రమ నిర్మాణాలు







అధికారుల ఆదేశాలకే గౌరవం లేదు
అదనపు అంతస్తులతో సమస్యలు పెరుగుతున్నాయని స్థానికుల ఆవేదన

తెలుగుజ్యోతి,శేరిలింగంపల్లి, జూన్ 28:

శేరిలింగంపల్లి పరిధిలోని కొండాపూర్ డివిజన్ రాజా రాజేశ్వర కాలనీ, రాఘవేంద్ర కాలనీలలో అధికార పార్టీ ప్రజా ప్రతినిధుల పేరును ఉపయోగించుకుంటూ అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్న ఘటన వెలుగులోకి వచ్చింది. దీపక్ అనే స్థానిక రాజకీయ నాయకుడు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అదనపు అంతస్తులతో భవనాలు నిర్మిస్తూ లక్షలాది రూపాయలు ఆర్జిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. జీహెచ్ఎంసీ అధికారుల ఆదేశాలను సైతం పట్టించుకోకుండా నిర్మాణాలు కొనసాగుతున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. ఇంకా, అక్రమ నిర్మాణదారుల వద్ద నుంచి డబ్బులు తీసుకుని అధికారులను ప్రభావితం చేస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఒకవైపు ప్రభుత్వం పట్టణ ప్రణాళిక విభాగం ద్వారా అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచిస్తుండగా, ఫిర్యాదులు వచ్చినప్పటికీ దీపక్‌కు సంబంధించిన భవనాలపై చర్యలు తీసుకోకపోవడంపై పౌరసమాజం ప్రశ్నలు లేవనెత్తుతోంది. సుమారు 50 మంది నివసించాల్సిన భవనాల్లో అదనపు అంతస్తులు నిర్మించి వందలాది మందికి నివాసం కల్పించడం వల్ల డ్రైనేజ్, తాగునీరు, ట్రాఫిక్ సమస్యలు తీవ్రమవుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై వెంటనే చర్యలు తీసుకుని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని జీహెచ్ఎంసీ అధికారులను ప్రజలు కోరుతున్నారు.

## పోలియో చుక్కలు వేద్దాం పోలియో రైతు సమాజాన్ని నిర్మిద్దాం చిమ్ముల గోవర్ధన్ రెడ్డి.




తెలుగు జ్యోతి న్యూస్ 28 జూన్ సంగారెడ్డి ప్రతినిధి.

గుమ్మడిదల, చిమ్ముల గోవర్ధన్ రెడ్డి తెలుగు జ్యోతి ప్రతినిధితో మాట్లాడుతూ ఐదేళ్లలోపు చిన్నారులకు మీ దగ్గరలో ఉన్న ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన పోలియో బూతులలో అంగన్వాడి లతో పల్స్ పోలియో చుక్కలు వేయించండి అని తెలియజేశారు. ఒకవేళ ఆదివారం వేయించడం కుదరని యెడల సోమ మంగళవారాలలో ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు వేస్తారని తెలియజేశారు. పోలియో చుక్కలు వేయిద్దాం పోలియో రైత సమాజాన్ని నిర్మిద్దాం అన్నారు. తల్లిదండ్రులు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కొనియాడారు. భవిష్యత్తులో ఎలాంటి అనారోగ్య పరిస్థితులకు గురికాకుండా చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలన్నారు. ప్రభుత్వ అధికారులు మెడికల్ సిబ్బంది చేత మన గ్రామాలకు వచ్చి పల్స్ పోలియో చుక్కలు వేస్తున్న సందర్భంగా ప్రతి ఒక్కరు వారికి సహకరించి చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలన్నారు.

# ప్రతి బీఆర్ఎస్ కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుంది: కేటీఆర్





వికారాబాద్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో కార్యకర్తలకు భరోసా
-- సభ్యత్వ నమోదు ఉద్యమంలా నిర్వహించాలని పిలుపు

వికారాబాద్ జిల్లా బ్యూరో: వి. వెంకటేష్ చారి

తెలుగు జ్యోతి న్యూస్



వికారాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్), ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సమావేశంలో ఎస్.ఐ.ఆర్. (ా.×.=.) అంశంతో పాటు బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. గ్రామ స్థాయి నుంచి బూత్ స్థాయి వరకు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేసి, పార్టీని మరింత బలోపేతం చేయాలని నాయకత్వం సూచించింది. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, "ప్రతి బీఆర్ఎస్ కార్యకర్తకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. ఎలాంటి పరిస్థితుల్లోనూ కార్యకర్తలు అధైర్యపడాల్సిన అవసరం లేదు. మీకు పార్టీ నాయకత్వం అండగా ఉంటుంది. కార్యకర్తల త్యాగాన్ని, కష్టాన్ని పార్టీ ఎప్పటికీ మరవదు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఉద్యమంలా నిర్వహించి, పార్టీ సిద్ధాంతాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలి" అని భరోసా ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మాట్లాడుతూ, కేటీఆర్ నాయకత్వంలో ప్రతి కార్యకర్త మరింత అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుందని, కార్యకర్తల ఐక్యతే పార్టీకి అతిపెద్ద బలమని పేర్కొన్నారు.

అదే సందర్భంగా, రానున్న ఎన్నికల్లో ప్రజల ఆశీర్వాదంతో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వస్తుందనే విశ్వాసాన్ని కేటీఆర్ వ్యక్తం చేసినట్లు పార్టీ నాయకులు తెలిపారు. తెలంగాణ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే పార్టీ లక్ష్యమని, ప్రతి కార్యకర్త ప్రజల్లోనే ఉండి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223

# ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమాన్ని పరిశీలించిన కొలన్ హన్మంత్ రెడ్డి

**తెలుగు జ్యోతి న్యూస్ కుత్బుల్లాపూర్, జూన్ 28:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 281, 283 డివిజన్లలో జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమాన్ని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఆదివారం బీఎల్ఓలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించే లక్ష్యంతో బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి ఓటరు నమోదు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఓటరు జాబితాలో ఖచ్చితత్వం ఉండేలా అవసరమైన వివరాలను సేకరించి పారదర్శకంగా నమోదు ప్రక్రియ చేపట్టాలని తెలిపారు. ప్రజలు బీఎల్ఓలు అందజేసే ఎన్యుమరేషన్ ఫారమ్‌ను సక్రమంగా నింపి సమర్పించాలని, 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువత ఈ అవకాశాన్ని



వినియోగించుకుని కొత్త ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి ఒక్కరూ ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమంలో భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీ వెస్ట్ అధ్యక్షుడు బియ్యని శివకుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనిమిరెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జయరాం, రవీందర్ గుప్తా, కనుకరావు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ జలీల్ ఖాన్, డివిజన్ వైస్ ప్రెసిడెంట్ తైలం శ్రీనివాస్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్యాంబాబు, భాస్కర్ చారి, అజర్, ఎస్. లక్ష్మి, కె. లక్ష్మి, వెంకటేష్ యాదవ్, వెంకటేష్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మాధవి రాణి, నీలా గుప్తా, జానకి, కె. రాజు, ఎల్లయ్య, కాక పాషా బాయ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ వడ్డెర జేఏసీ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**రాజకీయ ఐక్యతకు పిలుపు**

**రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల్లో పోటీ చేయాలని నిర్ణయం**

**తెలుగుజ్యోతి,శేరిలింగంపల్లి, జూన్ 28:**

తెలంగాణ వడ్డెర కార్మిక సంఘం ఆధ్వర్యంలో విద్యానగర్ కేబి కాంప్లెక్స్‌లోని కార్యాలయంలో వడ్డెర కుల సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న వడ్డెరలతో పాటు ఇతర కులాల కార్మికులకు ప్రభుత్వం అందించే లేబర్ గుర్తింపు కార్డులపై అవగాహన కల్పించి, అందరికీ కార్డులు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

వడ్డెరలు రాజకీయంగా ఎదగాలంటే ఐక్యత అవసరమని, వివిధ పార్టీలలో విడిపోయి పనిచేయడం వల్ల కులానికి నష్టం జరుగుతోందని పేర్కొన్నారు. ఇతర కుల సంఘాలతో కలసి ఒకే వేదికపైకి వచ్చి రాజకీయ భవిష్యత్తుకు పునాది వేయాలని నిర్ణయించారు. రాబోయే





మున్సిపల్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా పోటీ చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ వడ్డెర జేఏసీ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర కన్వీనర్‌గా పల్లపు సత్యనారాయణను, ముఖ్య సలహాదారులుగా రూపని లోకనాథం, డాక్టర్ కుంచపు వెంకన్న, అల్లెపు అంజయ్యను ఎంపిక చేశారు. కో కన్వీనర్లుగా పల్లపు యాదయ్య, సల్లంగుల శ్రీశైలం, బండారు బాబు, విడగొట్టే కృష్ణ, దండుగుల మోహన్‌లను, కమిటీ సభ్యులుగా గోగుల రమేష్, సల్లంగుల వెంకటేష్, దండగుల వెంకటేష్, తాపల గిరిబాబు, సల్లంగుల శంకర్‌లను ఎన్నుకున్నారు. సమావేశంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేసిన టీజీఐఐ సీ చైర్మన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డి.

**తెలుగు జ్యోతి న్యూస్ సంగారెడ్డి**

**జూన్ 28 సంగారెడ్డి ప్రతీది.**

సంగారెడ్డి పట్టణంలోని ఇందిరానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పి హెచ్ సి) లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని టి జి ఐ ఐ సి చైర్మన్ శ్రీమతి తూర్పు నిర్మల జగ్గారెడ్డి ప్రారంభించి చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తూర్పు నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో జీరో నుంచి అయిదు సంవత్సరాల వయస్సు అందేలా పకడ్బందీ చర్యలు చేపట్టినట్టు తెలిపారు. జిల్లాలో ఏ ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు వేయించకుండా మిగిలిపోకుండా పోలియో బూతులు, ఇంటింటి సర్వే బృందాల ద్వారా ప్రత్యేక కార్యచరణ అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

జిల్లావ్యాప్తంగా ఏర్పాటుచేసిన 1.37 పోలియో బూతులలో ఉదయం 7.00. నుండి సాయంత్రం 6 .00 గంటల వరకు పోలియో చుక్కలు వేస్తున్నట్లు తెలిపారు. అనంతరం జూన్ 29. 30 తేదీల్లో ఇంటింటికి వెళ్లి తొలి రోజు మిగిలిపోయిన చిన్నారులకు పోలియో చుక్కలు వేయనున్నట్లు చెప్పారు. జిల్లాలోని 1, 80,405 మంది





0.5 సంవత్సరాల వయసు గల చిన్నోళ్లకు పోలియో చుక్కలు వేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 1.5 83 మంది ఏఎన్ఎంలు, 94 మంది ఆశా కార్యకర్తలు, 1,505. మంది అంగన్వాడి కార్యకర్తలు, 625 మంది ఇతర వాలంటర్లు, 6
మంది ప్రోగ్రాం అధికారులు పాల్గొన్నట్లు తెలిపారు

వలస కార్మికుల పిల్లలు, ఇటుక పట్టిలు, నిర్మాణ ప్రాంతాలు, గిరిజన ప్రాంతాల్లో నివసించే చిన్నారులపై ప్రత్యేక దృష్టి సారించి వారికి కూడా తప్పనిసరిగా పోలియో చుక్కలు అందేలా చర్యలు తీసుకోవాలంటున్నామని తెలిపారు. 0.5 సంవత్సరాల వయసుగల ప్రతి చిన్నారికి తప్పనిసరిగా రెండు పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. గతంలో పోలియో చుక్కలు వేయించినప్పటికీ మరోసారి వేయించడం ద్వారా పూర్తి రక్షణ లభిస్తుందని పేర్కొన్నారు. ప్రతి తల్లి దండ్రి తమ పిల్లలను సమీపంలోని పోలియో భూతులకు తీసుకువచ్చి పోయే చుక్కలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కూన వనిత సంతోష్, డి ఎం అండ్ హెచ్ ఓ, మున్సిపల్ కౌన్సిలర్లు, సంగీత మహేష్ ముదిరాజ్, రవీందర్ నాయక్, వైద్యులు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హైటెక్ సిటీలో భక్తిరస ప్రవాహం..

# వైభవంగా శ్రీ భద్రాచల రామదాసు సంకీర్తనల ప్రచార కార్యక్రమం

**తెలుగు జ్యోతి హైదరాబాద్**

**(హైటెక్ సిటీ), జూన్ 28:**

హైటెక్ సిటీలోని శ్రీ సీతారామస్వామి ఆలయంలో నూతనంగా ప్రతిష్ఠించిన శ్రీ అభయ ఆంజనేయస్వామి విగ్రహ మహోత్సవాల్లో భాగంగా నిర్వహించిన శ్రీ భద్రాచల రామదాసు సంకీర్తనల ప్రచార కార్యక్రమం అత్యంత వైభవంగా, భక్తి శ్రద్ధల మధ్య జరిగింది.

ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఆధ్యాత్మిక సంగీత కార్యక్రమంలో సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత, సంగీత కళారత్న, ప్రముఖ కర్ణాటక సంగీత విద్వాంసుడు డి. శేషాచారి (హైదరాబాద్ బ్రదర్స్) శిష్య బృందం ఆలపించిన శ్రీ భద్రాచల రామదాసు కీర్తనలు ఆలయ ప్రాంగణాన్ని భక్తిరసంతో నింపాయి. మధురమైన గాత్రం, శాస్త్రీయ సంగీత నైపుణ్యం, భావపూర్వక ఆలాపనతో వారు ఆలపించిన ప్రతి కీర్తన భక్తులను ఆధ్యాత్మిక పారవశ్యంలో ముంచెత్తింది. తెలుగు భక్తి సాహిత్యంలో చిరస్థాయిగా నిలిచిన శ్రీ భద్రాచల రామదాసు కీర్తనలను దేశ విదేశాల్లో మరింత విస్తృతంగా ప్రచారం చేయాలనే సంకల్పంతో డి. శేషాచారి శిష్య బృందం ఈ వినూత్న ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా హైదరాబాద్ నగరంలోని వివిధ దేవాలయాలు, సాంస్కృతిక వేదికలు, ఆధ్యాత్మిక సభల్లో ప్రతి నెలా నిరంతరాయంగా రామదాసు సంకీర్తనల ప్రచార కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తి సంగీతం ద్వారా యువతలో భారతీయ సంస్కృతి, ఆధ్యాత్మిక విలువలు, తెలుగు భక్తి సాహిత్య గొప్పతనాన్ని చాటిచెప్పాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాలను విస్తృత స్థాయిలో చేపడుతున్నట్లు పేర్కొన్నారు. రామదాసు కీర్తనల ద్వారా భక్తి, సంగీతం, సంస్కృతి సమాజానికి చేరువ కావడంతో పాటు భావితరాలకు ఈ గొప్ప వారసత్వాన్ని అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాలను కొనసాగించనున్నట్లు వెల్లడించారు. ఈ ఆధ్యాత్మిక సంగీత వేడుకకు భక్తులు,



సంగీతాభిమానులు, సాంస్కృతిక రంగ ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరై సంకీర్తనలను ఆస్వాదించారు. భక్తి, సంగీతం, సంస్కృతి సమ్మేళనంగా సాగిన ఈ కార్యక్రమం ప్రతి ఒక్కరినీ విశేషంగా ఆకట్టుకుని ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించింది.

## సోమయ్య నగర్‌లో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కేపీ వివాహనంద్



**తెలుగు జ్యోతి న్యూస్ జగద్గిరిగుట్ట: జూన్ 28**

126వ డివిజన్ పరిధిలోని సోమయ్య నగర్‌లో నూతన కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆదివారం శంకుస్థాపన చేశారు. సాలాసార్ హనుమాన్ దేవాలయ దాతల సహకారంతో సుమారు రూ.3.50 లక్షల వ్యయంతో ఈ కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపడుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ హాల్ నిర్మాణం పూర్తయితే స్థానిక ప్రజలకు సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యే వివేకానంద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షుడు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సోమయ్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు తోక యాదగిరి, ఉపాధ్యక్షుడు సతీష్, ప్రధాన కార్యదర్శి గణేష్‌తో పాటు సభ్యులు దుర్గేష్, మనోజ్, ఉదయ్, నవీన్, సత్తిరెడ్డి, కుమారస్వామి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బండోనిగూడలో ఎస్ఐఆర్ ప్రత్యేక డ్రైవ్‌కు



**ఇంటింటికీ ఓటరు ఫారాల పంపిణీ.. అర్హులంతా నమోదు చేసుకోవాలి**

**సర్పంచ్ జెట్ట కుమార్ ఆధ్వర్యంలో విస్తృత అవగాహన కార్యక్రమం**

**తెలుగు జ్యోతి న్యూస్**

నందిగామ మండల పరిధిలోని బండోనిగూడ గ్రామంలో ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ జెట్ట కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం విస్తృతంగా నిర్వహించారు. ఓటరు జాబితాను మరింత పారదర్శకంగా, ఖచ్చితంగా రూపొందించేందుకు ఇంటింటికీ వెళ్లి కొత్త ఓటరు నమోదు, పేరు మార్పు, చిరునామా సవరణ, ఇతర వివరాల సరిదిద్దుకునేందుకు అవసరమైన దరఖాస్తు ఫారాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ జెట్ట కుమార్ మాట్లాడుతూ, గ్రామ ప్రజలు తమ ఓటరు వివరాలను తప్పనిసరిగా పరిశీలించుకోవాలని, ఏవైనా తప్పులు లేదా మార్పులు ఉంటే వెంటనే సంబంధిత ఫారాలను నింపి సమర్పించాలని సూచించారు. 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి అర్హుడు ఓటరుగా నమోదు చేసుకుని ప్రజాస్వామ్య బలోపేతానికి భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సర్పంచ్ మెగావత్ రాము నాయక్ , వార్డు సభ్యుడు జక్కని నవీన్, ఎత్తిన అశోక్ రాజేష్, అంగన్‌వాడీ టీచర్ జెట్ట సుజాత తదితరులు పాల్గొన్నారు.

## పిడుగు పడి 15 మేకలు మృతి.. రైతుకు భారీ నష్టం

**వికారాబాద్ జిల్లా బ్యూరో వి వెంకటేష్ చారి**

**తెలుగు జ్యోతి న్యూస్,**

సంఘటన స్థలాన్ని పరిశీలించిన గ్రామ ఉప సర్పంచ్, వార్డు సభ్యుడు

రుద్రారం: రుద్రారం గ్రామంలో ఆదివారం కురిసిన వర్షం సందర్భంగా పిడుగు పడటంతో రైతు కంది ఆశయ్యకు చెందిన 15 మేకలు అక్కడికక్కడే మృతి చెందాయి. ఈ ఘటనతో రైతుకు తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లింది. సమాచారం అందుకున్న గ్రామ ఉప సర్పంచ్, వార్డు సభ్యుడు వెంకటయ్య సంఘటన స్థలానికి చేరుకుని మృతిచెందిన మేకలను పరిశీలించారు. రైతు ఆశయ్యను పరామర్శించి జరిగిన నష్టంపై ఆరా తీశారు. ప్రకృతి వైపరీత్యం కారణంగా తీవ్రంగా నష్టపోయిన రైతుకు ప్రభుత్వం వెంటనే తగిన ఆర్థిక పరిహారం అందించి ఆదుకోవాలని గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు కోరారు. వ్యవసాయం, పశుపోషణపై ఆధారపడిన రైతులకు ఇలాంటి ఘటనలు తీవ్ర ఇబ్బందులను కలిగిస్తాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు.



# నందిగామ మండలవ్యాప్తంగా ఉత్సాహంగా పోలియో చుక్కల కార్యక్రమం


నందిగామ గ్రామ సర్పంచ్ కొమ్ము కృష్ణ



బండోనీగూడ గ్రామ సర్పంచ్ జెట్ట కుమార్



జాతీయ పల్స్ పోలియో దినోత్సవాన్ని పురస్కరించుకుని నందిగామ మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. కొత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ దీప్తి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సీడీ తండా సర్పంచ్ గబ్రు చౌహాన్ చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. రెండు చుక్కలతో చిన్నారులను పోలియో బారిన పడకుండా కాపాడవచ్చని, ప్రతి తల్లిదండ్రి ఈ కార్యక్రమాన్ని బాధ్యతగా తీసుకోవాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రవీందర్ నాయక్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు శ్రీను నాయక్, వార్డు సభ్యులు, నాయకులు, తండా ప్రజలు పాల్గొన్నారు.నందిగామ ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన పోలియో బూత్‌ను రంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు కొమ్ము కృష్ణ ప్రారంభించి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఉప సర్పంచ్ సారా వెంకటేష్ గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ చాకలి నరసింహాతో పాటు నాయకులు, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.బండోనీగూడ గ్రామ అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ జట్ట కుమార్ కురుమ చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. "నిండైన జీవితానికి రెండు చుక్కలే బలం" అని పేర్కొంటూ ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాము నాయక్, వార్డు సభ్యులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# చర్ల గోపులారం గ్రామ పంట పొలాల వద్ద బోర్ల నుంచి విద్యుత్ కేబుల్ తీసుకెళ్లిన గుర్తుతెలియని వ్యక్తులు.







తెలుగు జ్యోతి న్యూస్ 28 జూన్ సంగారెడ్డి ప్రతినిధి.

సంగారెడ్డి జిల్లా, కొండాపూర్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో గత కొన్ని నెలల నుంచి వ్యవసాయదారుల పంట పొలాల దగ్గర ఉన్నటువంటి బోరు బావుల నుంచి, విద్యుత్ స్తంభాల నుంచి బోరు మోటర్ స్టార్టర్లకు కనెక్షన్ ఉన్నటువంటి విద్యుత్ కేబుల్ ను తరచుగా దొంగలు కట్ చేసి తీసుకెళ్తున్నారు. నిన్నటి రాత్రి చర్ల గోపులారం గ్రామ శివారులో గల వ్యవసాయదారుల బోరుబావుల విద్యుత్ స్తంభాల నుంచి స్టార్టర్లకు ఉన్నటువంటి విద్యుత్ కేబుల్ ను గుర్తు తెలియని వ్యక్తులు కట్ చేసి తీసుకుపోవడంతో వ్యవసాయదారులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. వర్షాకాలం సీజన్లో వరి పొలాలు నాటు వేసుకునే పరిస్థితుల్లో ఇలా దొంగతనంగా విద్యుత్ కేబుల్ ను తీసుకుపోవడంతో వ్యవసాయదారులు రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. కొండాపూర్ మండలం పోలీస్ అధికారులు, పోలీసుల చేత రాత్రి వేళల్లో పెట్రోలింగ్ చేస్తే వ్యవసాయదారుల విద్యుత్ కేబుల్ దొంగతనాలను అరికట్టడానికి వీలవుతుందని రైతులు తెలియజేస్తున్నారు. తక్షణమే కొండాపూర్ పోలీసు అధికారులు కొండాపూర్ మండల పలు గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహించాలని కొండాపూర్ మండల ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, ప్రజలు రైతులు కోరుతున్నారు. విద్యుత్ స్తంభాల నుంచి మోటారు స్టార్టర్లకు ఉన్న కేబుల్ ను దొంగలించిన వారిని గుర్తించి తక్షణమే వారిపై చట్టరీత్యా చర్య తీసుకోవాల్సిందిగా పలు గ్రామాల వ్యవసాయదారులు రైతులు ప్రజలు కోరుతున్నారు.

## శ్రీ సాయి రాజేశ్వరి ఫేజ్-2 కాలనీలో పర్యటించిన మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి

పటాన్చెరు జూన్ 28
తెలుగు జ్యోతి రిపోర్టర్
మన్నె ప్రసాద్





అమీన్పూర్ డివిజన్ పరిధిలోని శ్రీ సాయి రాజేశ్వరి ఫేజ్-2 కాలనీలో ఆదివారం ఉదయం అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి పర్యటించి కాలనీ వాసులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా స్థానికులు తాగునీటి సరఫరా, రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ, వీధి దీపాలు, పారిశుద్ధ్యం తదితర సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. కాలనీలో నెలకొన్న సమస్యలను ఓపికగా విన్న తుమ్మల పాండురంగా రెడ్డి, ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అభివృద్ధి పనుల్లో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, కాలనీ వాసులు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తానని ఆయన తెలిపారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సంక్షేమం, కాలనీ అభివృద్ధే తన లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కృష్ణ, ఉపేందర్ రెడ్డి, కొల్లూరు చంద్రకళ గోపాల్, కాలనీ వాసులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం కాలనీ ప్రజలు తమ సమస్యలను స్వయంగా తెలుసుకుని పరిష్కారానికి హామీ ఇవ్వడంపై మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## తెర్పోల్ గ్రామంలో మురికి కాల్వ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్.

తెలుగు జ్యోతి న్యూస్ 28 జూన్ సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.

కొండాపూర్ మండలం తెర్పోల్ గ్రామంలో 8 లక్షల వ్యయంతో చేపటనున్న ఓపెన్ డ్రైన్ నిర్మాణ పనులకు సంగారెడ్డి శాసన చింతా ప్రభాకర్ స్థానిక సర్పంచి సతీష్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సభ్యులు, బి ఆర్ ఎస్ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.






## పల్స్ పోలియో విజయవంతానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి: నల్లా జై శంకర్ గౌడ్

తెలుగు జ్యోతి న్యూస్
కుత్బుల్లాపూర్, జూన్ 28:



కుత్బుల్లాపూర్ గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో చుక్కల మందు కార్యక్రమంలో మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి నల్ల జై శంకర్ గౌడ్, మేడ్చల్ అర్బన్ జిల్లా కౌన్సిల్ సభ్యుడు పులి బలరాం పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా నల్ల జై శంకర్ గౌడ్ మాట్లాడుతూ, దేశం నుంచి పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వం చేపడుతున్న పల్స్ పోలియో కార్యక్రమం అత్యంత కీలకమని అన్నారు. ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు.పల్స్ పోలియో కార్యక్రమం ద్వారా పిల్లలను శాశ్వత వికలాంగత్వానికి దారితీసే పోలియో వైరస్ నుంచి రక్షించవచ్చని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను ప్రజలు అవగాహనతో స్వీకరించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## సోమవారం నాడు సంగారెడ్డి పి ఎస్ ఆర్ గార్డెన్ లో కల్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ నిర్వహించబడును.




సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ పాల్గొంటారు.
సంగారెడ్డి పట్టణంలో సోమవారం నాడు సంగారెడ్డి పీఎస్ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడును. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్ పాల్గొంటారు. కావున మండలంలోని పార్టీ నాయకులు సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు, బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు లబ్ధిదారులు హాజరు కాగలరని కొండాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విట్టల్ పేర్కొన్నారు. తేదీ 29 జూలై 2026 న ఉదయం 9 గంటలకు రావలసిందిగా కోరినారు.

## సోమవారం ఉదయం 10 గంటలకు పి ఎస్ ఆర్ గార్డెన్ లో కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ నిర్వహించబడును.




**ఈ కార్యక్రమానికి అతిథిగా టి జి ఐఐసి చైర్మన్ నిర్మలా విచ్చేయుచున్నారు.**

తెలుగు జ్యోతి న్యూస్ 28 జూన్ సంగారెడ్డి ప్రతినిధి

సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి పట్టణం పిఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టి జి ఐ ఐ సి చైర్పర్సన్ శ్రీమతి నిర్మల జగ్గారెడ్డి గారు విచ్చేయుచున్నారు. కావున కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు సంబంధిత లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా సంగారెడ్డి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కిరణ్ గౌడ్, మరియు సంగారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు గంగేరి శ్రీహరి కోరినారు.

## వెంకమ్మగూడ గ్రామంలో చిన్నారుల ఆరోగ్యమే గ్రామాభివృద్ధికి పునాది గ్రామ సర్పంచ్ గొర్లపల్లి అశోక్

తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి
జూన్ 28



నందిగామ మండల పరిధిలోని వెంకమ్మగూడ గ్రామంలో జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గొర్లపల్లి అశోక్ స్వయంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ఐదు సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించడం ద్వారా పోలియో రహిత సమాజ నిర్మాణానికి తోడ్పడాలని తల్లిదండ్రులకు సూచించారు. ఒక్క చిన్నారి కూడా మిస్ కాకుండా సమీప పోలియో కేంద్రానికి తీసుకువచ్చి చుక్కలు వేయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వడ్డే యాదయ్య, వార్డు సభ్యులు చిర్ర నరసింహా, గుండాల మనీలా రవి, గుండాల స్వప్న విజయ్, తీగా పూర్ సునీత రాజు మాజీ వార్డ్ సభ్యులు కుమ్మరి దేవప్ప, వడ్డే శ్రీనివాస్, ఆశా వర్కర్లు జయమ్మ, అంగన్వాడీ టీచర్ మానెమ్మ, గ్రామ ఆరోగ్య సిబ్బంది, గ్రామ ప్రజలు, చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

తెలుగు జ్యోతి
అనుక్షణం జనం కోసం జాతీయ దినపత్రిక


# క్యాథలిక్ అసోసియేషన్ ఆఫ్ హైదరాబాద్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక






జేమ్స్ సిల్వెస్టర్ అధ్యక్షుడిగా ఎన్నిక -- ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన బృందానికి అభినందనల వెల్లువ

తెలుగు జ్యోతి జూన్ 28 హైద్రాబాద్

క్యాథలిక్ అసోసియేషన్ ఆఫ్ హైదరాబాద్ (జూూం) 2026--2029 పదవీకాలానికి సంబంధించిన ఎన్నికలు శుక్రవారం ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా పూర్తయ్యాయి. ఎన్నికల కమిటీ ఆధ్వర్యంలో నిబంధనల ప్రకారం ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించగా, నామినేషన్ గడువు ముగిసే నాటికి ఒకే ప్యానల్ నామినేషన్ దాఖలుకావడంతో ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగినట్లు ఎన్నికల అధికారులు అధికారికంగా ప్రకటించారు. ఎన్నికల షెడ్యూల్‌ను మే 26న విడుదల చేసి, జీవితకాల సభ్యులు, అన్ని పారిష్‌లకు చెందిన ఫాదర్లకు సమాచారం అందించారు. నామినేషన్ల పరిశీలన అనంతరం అన్ని నామినేషన్లు చెల్లుబాటు అయ్యాయని ఎన్నికల కమిటీ వెల్లడించింది. అనంతరం జూన్ 26న ఫలితాలను అధికారికంగా ప్రకటించింది. నూతన కార్యవర్గ అధ్యక్షుడిగా లిజేమ్స్ సిల్వెస్టర్‌లి ఎన్నిక కాగా, ఉపాధ్యక్షుడిగా లిఏ. లారెన్స్, ప్రధాన కార్యదర్శిగా లిలిఇవానో బెర్నార్డ్ వాజ్, సంయుక్త కార్యదర్శిగా లిలిమోనాలిసా, కోశాధికారిగా లిలికె. జోసెఫ్ దేవస్సీలి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదేవిధంగా మేనేజింగ్ కమిటీ సభ్యులుగా లిమార్టిన్ మైకేల్, గాడే బాల్ రెడ్డి, ఎస్. ఆంథోనీ, మెల్విన్ బెనెడిక్ట్, జోసెఫ్ కె.డి., ఎడ్వర్డ్ హ్యారీ జేమ్స్, అరుల్ రాజన్, అరోకియనాథన్, అరుల్ ఫ్రెడ్రిక్ జోసెఫ్, జయ సుధా రాణి, సి. రవీంద్రనాథ్ జోసెఫ్, స్టాన్లీ అబ్రహాం, క్రిస్టోఫర్ జోసెఫ్, హ్యారీ ప్యాట్రిక్, మారియా క్రిస్టినా అలెక్స్, ఆనంద్ ఫ్రాన్సిస్, జేవియర్ జో ఫెలిక్స్, దాస్ మాథ్యూ పాల్, లెరాయిడ్ అనిల్, జోసెఫిన్ ఫ్రాన్సిస్‌లి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారులు మాట్లాడుతూ ప్రజాస్వామ్య స్ఫూర్తితో, పరస్పర అవగాహనతో ఏకగ్రీవంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం సంఘ ఐక్యతకు నిదర్శనమని పేర్కొన్నారు. నూతన కార్యవర్గం సభ్యులంతా సంఘ అభివృద్ధి, సభ్యుల సంక్షేమం, యువత ప్రోత్సాహం, సామాజిక సేవా కార్యక్రమాల విస్తరణకు అంకితభావంతో కృషి చేయాలని ఆకాంక్షించారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు సంఘ సభ్యులు, ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి నాయకత్వంలో క్యాథలిక్ అసోసియేషన్ ఆఫ్ హైదరాబాద్ మరింత అభివృద్ధి సాధించి సమాజానికి విశిష్ట సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ ఎన్నికల ప్రక్రియను రిటర్నింగ్ ఆఫీసర్ లిస్లీవా గల్లెల్లి, సహాయ రిటర్నింగ్ ఆఫీసర్లు లిలిక్లారెన్స్ డన్, లిలిఅలెగ్జాండర్ ఫిలిప్స్, లిలిఫాబియన్ జోసెఫ్‌లి సమర్థవంతంగా నిర్వహించారు.

# 15 ఏళ్ల సమస్యకు మంత్రి పరిష్కారం

**కరీంనగర్ :** బస్సు సౌకర్యం లేని గ్రామాలకు కొత్త సర్వీసు ప్రారంభించి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చొరవ చూపించారు. దీంతో ఆ మార్గంలోని గ్రామాలు.. గత 15 ఏళ్లుగా బస్సు కోసం చూస్తున్న ఎదురుచూపులు ఫలించాయి. దీంతో వారు మంత్రి అడ్లూరికి ధన్యవాదాలు చెప్పారు. ఎన్నో ఏళ్లుగా తమ మార్గంలో బస్సు నడపాలని పలు గ్రామాల ప్రజలు కోరినా.. ఎవరూ పట్టించుకోలేదని మంత్రి అడ్లూరి తమ గోడు విని స్పందించారని వారు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత యుగంలో ప్రజల జీవనశైలి శరవేగంగా మారిపోతున్నా.. కొన్ని మారుమూల ప్రాంతాలు మాత్రం వెనకబడిపోతూనే ఉన్నాయి. ఇప్పటికీ దేశంలోని కొన్ని ప్రాంతాలకు కరెంటు, రోడ్లు, తాగునీరు, బస్సు సౌకర్యం లేకపోవడం తీవ్ర ప్రశ్నలకు దారితీస్తూనే ఉన్నాయి. ఈ క్రమంలోనే అలాంటి గ్రామాలకు మౌలిక వసతుల కల్పన జరిగితే.. ఆ జనాల్లో వచ్చే ఆనందాలే వేరు. ఇలా కనీస సౌకర్యాలు లేక అవస్థలు పడుతున్న వారి దీనస్థితిని చూసి రాజకీయ నాయకులు, ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, సెలబ్రిటీలు రంగంలోకి దిగి.. వారి సమస్యలను పరిష్కరిస్తున్న సంఘటనలు చూస్తూనే ఉన్నాం. తాజాగా బస్సు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్.. బస్సు సర్వీసు ఏర్పాటు చేసి వారి మొహాల్లో చిరునవ్వులు చిందేలా చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రం నుంచి వెల్గటూర్ మండల కేంద్రానికి 15 ఏళ్ల తర్వాత ఆర్టీసీ బస్సును పునరుద్ధరించారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చొరవతో వారికి బస్సు సౌకర్యం వచ్చింది. ఈ బస్సు సర్వీసు జగిత్యాల నుంచి ప్రారంభమై.. వయా గొల్లపల్లి, చిల్వకోడూర్, అబ్బాపూర్ మీదుగా వెల్గటూర్ వరకు గతంలో నడిచేది. కానీ ఆ బస్సు సర్వీసును రద్దు చేయడంతో ఆ మార్గంలో ఉండే గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ క్రమంలోనే తమకు తిరిగి బస్సు



సౌకర్యం కల్పించాలని.. గత 15 ఏళ్లుగా ఎంతోమందికి విజ్ఞప్తులు, వినతులు పెట్టుకున్నారు. ఈ క్రమంలోనే ఆయా గ్రామాల ప్రజలు మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌ను కోరగా ఆయన ప్రత్యేక చొరవ తీసుకొని వారికి తిరిగి బస్సు సౌకర్యం కల్పించారు. ఈ నేపథ్యంలోనే మంగళవారం రోజున అబ్బాపూర్ గ్రామంలో కొత్త బస్సు సర్వీసును మంత్రి అడ్లూరి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి అడ్లూరి.. బస్సు సౌకర్యం కోసం గ్రామస్థులు చాలాసార్లు తనకు విజ్ఞప్తి చేశారని గుర్తు చేసుకున్నారు. ఆయా గ్రామాల ప్రజల కోరిక మేరకు బస్సు సౌకర్యాన్ని తిరిగి అందుబాటులోకి తీసుకువచ్చినట్లు చెప్పారు. స్థానిక గ్రామాల ప్రజలు ఈ బస్సు సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. అదే సమయంలో అబ్బాపూర్ గ్రామంలో కొత్తగా ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్‌ను కూడా మంత్రి అడ్లూరి ప్రారంభించారు. అదే సమయంలో ఆ గ్రామంలో మూతబడిన పాఠశాల తిరిగి పునరుద్ధరించగా.. దాన్ని కూడా మంత్రి ప్రారంభించారు. ఇక ఆ పాఠశాలలో మౌలిక వసతులను కల్పించేందుకు తాను ప్రత్యేక చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఆ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేలా గ్రామస్థులు కృషి చేయాలని హితవు పలికారు.

# వానా కాల్ వచ్చేస్తోంది...
# వంటా వార్పు ఎలా

**నల్గొండ:** ప్రభుత్వం పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టి ఏండ్లు గడుస్తున్నా ఇప్పటికీ కిచెన్ షెడ్లు నిర్మించలేదు. దీంతో మండల వ్యాప్తంగా అనేక పాఠశాలల్లో చెట్ల కింద వంట చేస్తున్నారు. మండల వ్యాప్తంగా 57 ప్రభుత్వ విద్యాలయాలు ఉండగా అం దులో 4,000 వరకు విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువు తున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వండి పెట్టడానికి అవసరమైన మౌలిక వసతులు అనేక పాఠశాలలో ఇప్పటివరకు కల్పించలేదని విద్యార్థుల తల్లిదండ్రులు, వంట వండి పెట్టే ఏజెన్సీ మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనేక పాఠశాలల్లో నీటి వసతి లేదని, చాలా చోట్ల కిచెన్ షెడ్లు లేవని , దీనితో పాఠశాలల ఆవరణలో వరండాలు, చెట్ల కింద వంట చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెబుతున్నారు. స్మార్ట్ క్లాస్‌రూమ్స్ గురించి మాట్లాడుతున్న ఈ రోజుల్లో, ఇంకా వేలాది ప్రభుత్వ పాఠశాలల్లో చిన్నారుల మధ్యాహ్న భోజనం చెట్ల కిందే వండుతున్నారు. వర్షం వస్తే వంట ఆగిపోతుంది.. పిల్లలు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. చాలాచోట్ల నీటి వసతి లేని చోట వ్యవసాయ బావుల నుండి, సమీపంలోని ఇండ్ల నుండి నీళ్లు తెచ్చుకుంటున్నారు. వాతావరణం అనుకూలంగా ఉన్నప్పుడు వంటకి పెద్దగా ఇబ్బంది లేనప్పటికీ వర్షాకాలంలో తాము వంట చేయడానికి తీవ్ర అవస్థలు పడాల్సిన పరిస్థితి




ఏర్పడిందని చెబుతున్నారు. మధ్యాహ్న భోజనం వండి పెట్టడానికి అవసరమైన వంట చెరుకు నిల్వ చేయడం, సామాగ్రి నిలువ చేయడానికి ఇబ్బందులు పడుతున్నారు. భారీ వర్షాలు కురిసే జులై, ఆగస్టు నెలలో వంట చేయడం తమకు పెద్ద తంటగా మారిందని వాపోతున్నారు. ఇక అధిక సంఖ్యలో విద్యార్థులు చదువుతున్న హైస్కూళ్ళు, కొన్ని ప్రాథమిక పాఠశాలలో కిచెన్ షెడ్లు, డైనింగ్ హాళ్లు లేకపోవడంతో విద్యార్థులు భోజనం చేయడానికి ఇబ్బందులు పడుతున్నారు. వందల మంది విద్యార్థులు ఒకేసారి భోజనం చేయడానికి అనువైన వసతి లేక తరగతి గదుల్లో, పాఠశాల ఆవరణ చెట్ల కింద భోజనం చేస్తున్నారు. మన ఊరు మనబడి కార్యక్రమంలో డైనింగ్ హాళ్లను నిర్మించాలని గత ప్రభుత్వం నిర్ణయించగా చాలా చోట్ల పనులు చేపట్టి అసంపూర్తిగా వదిలేశారు. ఇక ఇదే తరహాలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కిచెన్ షెడ్ నిర్మాణం ప్రారంభించినప్పటికీ చాలా చోట్ల నిర్మించలేదు. దీనితో ఈ విద్యా సంవత్సరంలో కూడా పాత పద్ధతిలో చెట్ల కింద వంట చేయాల్సిన పరిస్థితి నెలకొందని చెబుతున్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి ప్రతి పాఠశాలలో కిచెన్ షెడ్డు, డైనింగ్ హాల్ నిర్మించి, నీటి వసతి కల్పించాలని కోరుతున్నారు. కేసముద్రం మండలంలోని అనేక ప్రభుత్వ పాఠశాలల్లో కిచెన్ షెడ్లు, డైనింగ్ హాళ్లు లేక మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ ఇబ్బందిగా మారింది. వర్షాకాలంలో వంట సిబ్బంది చెట్ల కింద వంట చేయాల్సి వస్తుండగా, విద్యార్థులు తరగతి గదుల్లో లేదా ఆవరణలో భోజనం చేస్తున్నారు. నీటి వసతి లేకపోవడం సమస్యను మరింత పెంచుతోంది.

## పాలమూరుకు బ్రహ్మోస్ యూనిట్

**మహబూబ్ నగర్ :** పాలమూరు జిల్లాకు ప్రతిష్టాత్మక బ్రహ్మోస్ మిస్సైల్ తయారీ యూనిట్ రానుందనే ఆశలు మళ్లీ చిగురిస్తున్నాయి. ఇటీవలే సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తో భేటీలో ఈ అంశం చర్చకు వచ్చింది. కేంద్ర ప్రభుత్వం మిస్సైల్ యూనిట్ ఏర్పాటుకు సానుకూలంగా ఉండడంతో మరోసారి ఆసక్తికరంగా మారింది. ప్రతిపాదిత ప్రాంతంపై త్వరలోనే ఓ నిర్ణయం తీసుకుంటారన్న ప్రచారం జోరుగా సాగుతోంది. గతేడాది జూన్ 18న సీఎం రేవంత్ రెడ్డితో బ్రహ్మోస్ ఏరోస్పేస్ సంస్థ ప్రతినిధులు సమావేశమయ్యారు. తెలంగాణ ప్రాంతంలో బ్రహ్మోస్ ఏరోస్పేస్ ను విస్తరించాలని సంస్థ ప్రతినిధులను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. హైదరాబాద్ ? బెంగళూరు మధ్యలో మహబూబ్ నగర్ జిల్లాలోని దేవరకద్ర మండలంలో అవసరమైన ప్రభుత్వ స్థలం ఉందని వివరించారు. సీఎం వినతికి స్పందించిన ప్రతినిధులు ఆ తర్వాత మూడురోజుల్లోనే స్థల పరిశీలన చేసి నివేదిక రూపొందించారు. వాస్తవంగా మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలంలోని బస్వాయ్ పల్లి, చౌదర్ పల్లి గ్రామాల మధ్య సుమారు 400 ఎకరాలకు పైగా ప్రభుత్వ భూమి ఉంది. బ్రహ్మోస్ మిస్సైల్ తయారీ యూనిట్, అనుబంధ సంస్థలకు అనుకూలంగా ఉంటుంది. ఔఊ 44, ఔఊ 167 కు మధ్యలో ఉన్న ప్రాంతం కావడంతో రవాణా సౌకర్యాలతో ఇబ్బందులు లేవు. అలాగే శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం సుమారు 100కిలో మీటర్ల దూరంలోనే ఉంది. గతేడాది స్థల పరిశీలన చేసిన అధికారులు పలు సూచనలు చేసినట్లు సమాచారం. మిగతా ప్రాంతాల్లోనూ స్థల అన్వేషణ చేసినా ఆఖీఆఒ బృందం పాలమూరు జిల్లా వైపే మొగ్గు చూపుతున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఇక బ్రహ్మోస్ మిస్సైల్ తయారీ యూనిట్ ఏర్పాటు మరోసారి చర్చకు రావడంతో చౌదర్ పల్లి, బస్వాయిపల్లి గ్రామస్థుల్లో ఆశలు పెరిగాయి. దేశ రక్షణలో కీలకంగా మారిన మిస్సైల్ తయారీ తమ ప్రాంతంలో తయారు కావడాన్ని గర్వంగా ఫీల్ అవుతామంటున్నారు. అన్ని సౌకర్యాలు అనుకూలంగా ఉన్న నేపథ్యంలో కచ్చితంగా ఈ బ్రహ్మోస్ మిస్సైల్ తయారీ యూనిట్ ఏర్పాటు అవుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. స్థానికంగా ఉపాధి అవకాశాలు, ప్రాంత అభివృద్ధికి అవకాశం లభిస్తుందని చెబుతున్నారు. త్వరలోనే ఈ ప్రతిష్మాత్మక ప్రాజెక్ట్ ఏర్పాటు విషయంలో కేంద్రం అనుమతి వస్తుందని అందరూ ఆశగా ఎదురు చూస్తున్నారు. అనుమతి వస్తే దేశ రక్షణ వ్యవస్థలో పాలమూరు ఖ్యాతి ఇమిడిపోనుంది.

## తెలంగాణకు బంపర్ ఆఫర్

## కేంద్ర కేబినెట్‌లోకి ఇద్దరు..ఓ రెడ్డి..ఓ బీసీ..!

**హైదరాబాద్ :** తెలంగాణపై బీజేపీ సీరియస్‌గానే ఉన్నది అధికారం దక్కించుకోవడమే కేంద్రంగా ఏమి చేయాలో అన్నీ చేయడానికి సిద్దపడింది. సేమ్ చంద్రబాబు తరహాలో అవును..చంద్రబాబు కూడా ఎక్కడ తగ్గాలో ఎక్కడ నెగ్గాలో తెలిసినవారు పరిస్థితులు ప్రతికూలంగా ఉన్నప్పుడు..ఏటికి ఎదురీదుతున్నప్పుడు, ఎవరితోనైనా చేతులు కలుపుతాడు అంతిమ లక్ష్యం అధికారం చేజిక్కించుకోవడం. ఇప్పుడు మోడీ, అమిత్ షాల ద్వయం తెలంగాణను తమ ఖాతాలో వేసుకునేందుకు పావులు కదుపుతున్నది. వ్యూహాలకు మరింతగా పదును పెడుతున్నది. మరో రెండు, మూడు రోజుల్లో కేంద్రం చేపట్టబోయే కేబినెట్ పునర్వ్యవస్థీకరణలో తెలంగాణకు రెండు మంత్రి పదవులు దక్కనున్నాయి. ఒక్కటి ఇస్తే అదే పదివేలు అనుకుంటున్నారంతా అలాంటిది రెండు ఇవ్వాలనే కచ్చితమైన నిర్ణయానికి వచ్చినట్టుగా ఢిల్లీ పెద్దలు చర్చించుకుంటున్నారు. ఇందులోనూ సామాజిక సమీకరణలకు పెద్దపీట వేయనున్నారు. డీకే అరుణ, ఈటల రాజేందర్‌లకు దాదాపుగా కేబినెట్‌లో బెర్త్ ఖరారైందని తెలుస్తోంది. మొదటి నుంచి వీరిద్దరి పేర్లు ప్రధానంగా చర్చలో ఉన్నాయి. కానీ ఇద్దరికీ ఇవ్వడం కష్టమేననే భావన అందరిలో ఉంది. ఇప్పటికే బండి సంజయ్, కిషన్‌రెడ్డిలకు మంత్రి పదవులున్నాయి. మరో ఇద్దరికి ఇవ్వకున్నా, ఈటల రాజేందర్‌కు వస్తుందనే ప్రచారం ఉండే. ఆయన బీఆరెస్ పార్టీని వీడిన తరువాత అమిత్ షా అభయం మేరకే బీజేపీలో చేరారు. మల్కాజిగిరి లోక్‌సభ స్థానం నుంచి ఆయన ఎంపీగా గెలిచారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఆర్థిక శాఖ మంత్రిగా ఆయనకు అపార అనుభవం ఉంది. బీసీ ముదిరాజ్ కులానికి చెందిన ఈటల రాజేందర్‌కు మాస్ లీడర్‌గా మంచి ఫాలోయింగ్ ఉంది. ఆయన సతీమణి రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు కావడంతో ఆ వర్గం నుంచి కూడా ఈటల రాజేందర్‌కు బలమైన మద్దతు లభిస్తోంది. ఈ నేపథ్యంలో ఈటల రాజేందర్‌కు మంత్రి పదవి ఇస్తే పార్టీని మరింత బలోపేతం దిశగా తీసుకెళ్తాడని, బీజేపీని తెలంగాణలో అధికారంలోకి తీసుకురావడం పక్కా అనే సమాచారం కేంద్రానికి ఎప్పటికప్పుడు చేరవేస్తూనే ఉన్నారు. మోడీ, అమిత్ షాలు కూడా ఈటలకు ప్రామిస్ చేసి ఉన్న నేపథ్యంలో సమయం కోసం చూస్తున్నారు. ఇప్పటికే ఆయన్ను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని చేయాలనే ఆలోచన చేసింది అధిష్టానం. కానీ ఇక్కడ కిషన్‌రెడ్డి అడ్డు తగిలాడు. మధ్యే మార్గంగా రాంచంద్రారావును తీసుకొచ్చి, ఆయనకు అధ్యక్ష పగ్గాలు అందించారు. అప్పట్నుంచి పూర్తిగా డిసాప్పాయింటెడ్‌గానే ఉన్నాడు ఈటల. తన పనేదో తాను చేసుకుంటూ పోతున్నాడు. ఎక్కడా వివాదాలు లేవు. పెద్దగా వార్తల్లో లేడు. తన అనుచరగణాన్ని కాపాడుకుంటూ వస్తున్నాడు. పార్టీలో కూడా క్రియాశీలకంగా కనిపించడం లేదు. ఇక్కడి నేతలపై అలకపాన్పెక్కిన ఈటలకు మంత్రి పదవి ఇవ్వడం మూలంగా ఆయన నాయకత్వానికి, పార్టీకి కూడా బూస్టింగ్ ఇచ్చినట్టవుతుందని భావిస్తోంది అధిష్టానం. ఇక డీకే అరుణకు ఇవ్వడం ద్వారా రెడ్డి సామాజికవర్గాన్ని మచ్చిక చేసుకుని పార్టీని అధికారంలోకి తీసుకురావాలనే ఆలోచన ఉంది. డీకే అరుణ మహబూబ్ నగర్ నుంచి ఎంపీగా ఉన్నారు. పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలిగా కూడా సేవలందిస్తున్నారు

## ప్రైవేట్ నుంచి ప్రభుత్వ బడుల బాట..

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాలలపై ఈ విద్యా సంవత్సరంలో తల్లిదండ్రుల విశ్వాసం గణనీయంగా పెరిగినట్లు కనిపిస్తోంది. గతంలో ప్రభుత్వ పాఠశాలల నుంచి ప్రైవేట్ విద్యాసంస్థలకు విద్యార్థులు వెళ్లడం సాధారణంగా కనిపించేది. అయితే ఈసారి పరిస్థితి భిన్నంగా మారింది. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల నుంచి పెద్ద సంఖ్యలో విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరడం విద్యారంగంలో కొత్త మార్పుకు సంకేతంగా భావిస్తున్నారు. అధికారిక లెక్కల ప్రకారం లక్షకు పైగా విద్యార్థులు ప్రభుత్వ బడులను ఎంచుకున్నట్లు తెలుస్తోంది. ఈ చేరికల పెరుగుదలకు ప్రభుత్వం చేపట్టిన పలు కార్యక్రమాలు ప్రధాన కారణంగా నిలిచాయని విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు. ముఖ్యంగా 'బడి పిలుస్తోంది కార్యక్రమం ద్వారా గ్రామాలు, పట్టణాల్లో విస్తృత స్థాయిలో అవగాహన కల్పించడం వల్ల తల్లిదండ్రుల్లో ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం పెరిగిందని అభిప్రాయపడుతున్నారు. పాఠశాలల్లో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, నాణ్యమైన బోధన గురించి ప్రజలకు వివరించడం కూడా సానుకూల ఫలితాలను ఇచ్చిందని చెబుతున్నారు. అంతేకాకుండా 'మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్స్ నిర్వహించడం ద్వారా తల్లిదండ్రులను పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములను చేశారు. పిల్లల చదువు, పాఠశాల నిర్వహణ, అవసరమైన వసతులపై నేరుగా అభిప్రాయాలు తెలుసుకోవడం వల్ల పరస్పర నమ్మకం పెరిగింది. ఈ విధానం ప్రభుత్వ విద్యాసంస్థలపై ప్రజల్లో మంచి అభిప్రాయాన్ని తీసుకువచ్చిందని అధికారులు భావిస్తున్నారు. ఇక ప్రైవేట్ పాఠశాలల్లో పెరుగుతున్న ఫీజులు కూడా చాలా కుటుంబాలకు భారంగా మారుతున్నాయి. దీంతో నాణ్యమైన విద్యతో పాటు తక్కువ ఆర్థిక భారం ఉండే ప్రభుత్వ పాఠశాలలను చాలా మంది తల్లిదండ్రులు ఎంచుకుంటున్నారని తెలుస్తోంది. ఇదే సమయంలో ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన బోధన, పరీక్షల్లో మంచి ఫలితాలు, విద్యార్థులకు అందుతున్న సదుపాయాలు కూడా ఈ మార్పుకు కారణమయ్యాయి. ప్రభుత్వం ఉపాధ్యాయులను ప్రోత్సహించే చర్యలు కూడా తీసుకుంది. పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలలు సాధించిన విజయాలను విస్తృతంగా ప్రచారం చేయడం వల్ల ఉపాధ్యాయుల్లో ఉత్సాహం పెరిగిందని విద్యావర్గాలు చెబుతున్నాయి. విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించే కార్యక్రమాలు కూడా కొనసాగుతున్నాయి. పాఠశాలల అభివృద్ధి కోసం మరో కీలక నిర్ణయంగా 159 ప్రభుత్వ పాఠశాలలను మోడల్ ప్రైమరీ స్కూళ్లుగా అభివృద్ధి చేయడానికి ఎంపిక చేశారు. మెరుగైన తరగతి గదులు, అవసరమైన మౌలిక సదుపాయాలు, ఆధునిక బోధనా పద్ధతులతో వీటిని తీర్చిదిద్దే దిశగా చర్యలు కొనసాగుతున్నాయి. అదే విధంగా లీప్ పాఠశాలల్లో 9వ, 10వ తరగతి విద్యార్థులకు గణితం, సైన్స్ విషయాల్లో కృత్రిమ మేధస్సు ఆధారిత ఏఐ ట్యూటర్ విధానాన్ని ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నారు. తొలి దశలో 175 పాఠశాలల్లో ఈ ప్రాజెక్టును ప్రారంభించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. విద్యార్థులు క్లిష్టమైన అంశాలను సులభంగా అర్థం చేసుకునేలా ఈ సాంకేతికత ఉపయోగపడుతుందని అధికారులు భావిస్తున్నారు. ప్రభుత్వం చేపడుతున్న ఈ చర్యలతో ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో విశ్వాసం మరింత పెరుగుతోంది. నాణ్యమైన విద్య, ఆధునిక సౌకర్యాలు, సాంకేతికత వినియోగం, ఉపాధ్యాయుల కృషి కలిసి ప్రభుత్వ విద్యా వ్యవస్థలో సానుకూల మార్పులకు దారి తీస్తున్నాయని విద్యారంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు



## అదిరిపోయే రేంజ్‌లో ఆరంభం

దేశవ్యాప్తంగా రూపొందుతున్న ప్రతిష్టాత్మక పానిండియా చిత్రాల్లో ఎన్టీఆర్ 'డ్రాగన్' ఒకటి. 'కేజీఎఫ్' ఫేం ప్రశాంత్‌నీల్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్‌పై ఇండియా లెవల్లో భారీ అంచనాలే ఉన్నాయి. ఈ సినిమా షూటింగ్ 50శాతం పూర్తయింది. ప్రస్తుతం ఎన్టీఆర్ ఎంట్రీ సీక్వెన్స్ కోసం భారీ సెట్ల నిర్మాణం జరుగుతున్నదని సమాచారం. ఈ సీక్వెన్స్‌లో తారక్ గెటప్ కొత్తగా ఉంటుందట. ఎన్టీఆర్ అభిమానులను దృష్టిలో పెట్టుకొని ప్రత్యేకంగా ఈ లుక్‌ని ప్రశాంత్‌నీల్ డిజైన్ చేశారట. ఈ సీక్వెన్స్‌లో ఎన్టీఆర్‌తో పాటు నలభైమంది ఫైటర్స్ కూడా భాగం కానున్నారట. ఈ సీక్వెన్స్‌తో షెడ్యూల్ పూర్తవుతుందని, ఓ పాట షూట్‌తో నెక్స్ట్ షెడ్యూల్ మొదలవుతుందని ఇన్‌సైడ్ టాక్. సాధారణంగా ప్రశాంత్‌నీల్ సినిమా ఫ్రేమ్స్ అన్నీ బ్లాక్ అండ్ గ్రే షేడ్స్‌లో ఉంటాయి. కానీ ఈ సినిమాను మాత్రం ఆయన కలర్‌ఫుల్‌గా తెరకెక్కిస్తున్నారట. రుక్మిణీ వసంత్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీమేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ కలిసి నిర్మిస్తున్న విషయం తెలిసిందే. రవి బస్రూర్ ఈ చిత్రానికి సంగీత దర్శకుడు.

# వెంకటేశ్ అలా.. కల్యాణ్‌రామ్ ఇలా..

అగ్ర హీరోలు వెంకటేశ్, కల్యాణ్‌రామ్ కాంబినేషన్‌లో అనిల్ రావిపూడి నిర్మిస్తున్న మల్టీస్టారర్ మూవీ ఈ నెల 22న లాంఛనంగా మొదలైన విషయం తెలిసిందే. త్వరలోనే ఈ సినిమా షూటింగ్‌ని అనిల్ రావిపూడి స్టార్ట్ చేయనున్నారు. దీనికోసం ఇప్పటికే హైదరాబాద్ ఆర్‌ఎఫ్‌సీలో భారీ సెట్‌ను కూడా నిర్మిస్తున్నట్టు తెలుస్తున్నది. ఈ లాంగ్ షెడ్యూల్‌లో వెంకటేష్, కల్యాణ్‌రామ్‌లపై కామెడీ సీన్స్‌తో పాటు ఓ పాటను కూడా షూట్ చేస్తారట. అంతేకాక, ప్రధాన తారాగణమంతా పాల్గొనగా కథలోని కీలక సన్నివేశాలను ఈ షెడ్యూల్‌లోనే చిత్రీకరిస్తారని వినికిడి.

ఈ సినిమాలో వెంకటేష్ అల్ట్రాస్టైలిష్ లుక్‌లో కనిపిస్తారట. ఆ లుక్‌కి పూర్తి భిన్నంగా కల్యాణ్‌రామ్ లుక్ ఉంటుందని సమాచారం. కుటుంబ భావోద్వేగాలు, కామెడీ ఎలిమెంట్స్ మేళవింపుగా ఈ సినిమా ఉంటుందని తెలుస్తున్నది. నవంబర్‌లోపు షూటింగ్ పార్ట్ మొత్తం పూర్తి చేసి సంక్రాంతి కానుకగా సినిమాను విడుదల చేయాలని అనిల్ రావిపూడి భావిస్తున్నారు. కీర్తి సురేశ్, కృతిశెట్టి కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రానికి 'జనవరి 13న విడుదల'అనే టైటిల్‌ని పరిశీలిస్తున్నట్టు ఇప్పటికే వార్తలొచ్చాయి. జీవీ ప్రకాశ్‌కుమార్ సంగీత దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సాహు గారపాటి నిర్మాత.



# దేశభక్తి నేపథ్యంలో



కొనంకి కార్తీక్ హీరోగా నటిస్తున్న యాక్షన్ థ్రిల్లర్ 'సోల్జర్'. '24ఐ7 ఆన్ డ్యూటీ' అనేది ఉపశీర్షిక. శ్రద్ధ ఖత్రి దర్శకత్వంలో కేవీ నాయుడు నిర్మిస్తున్న ఈ చిత్రం ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్నది. తాజాగా ఈ సినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ని మేకర్స్ విడుదల చేశారు. శక్తివంతమైన సైనికుడిగా కనిపిస్తున్న కొనంకి కార్తీక్‌ని ఈ పోస్టర్‌లో చూడొచ్చు. పోస్టర్‌లో కనిపిస్తున్న యుద్ధవాతావరణం, పోరాట ఛాయలు, రెపరెపలాడుతున్న త్రివర్ణ పతాకం సినిమాపై అంచనాలు పెంచుతున్నాయి. దేశ భద్రతకోసం అహర్నిశలు శ్రమిస్తున్న భారత సైనికులకు ఈ చిత్రం నివాళిగా నిలుస్తుందని, ఆద్యంతం దేశభక్తి నేపథ్యంలోనే ఈ సినిమా సాగుతుందని మేకర్స్ చెబుతున్నారు. ప్రియాంక వర్మ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: సందీప్ బద్దుల, నిర్మాణం: కొనంకి ఎంటర్‌టైన్మెంట్స్.

## హృద్యమైన ప్రేమకథ



'కోర్ట్' ఫేమ్ శ్రీదేవి, ఏగన్, ఫెమినా జార్జ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తమిళ చిత్రం 'హైకూ'. యువరాజ్ చిన్నసామి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా చిత్రీకరణ పూర్తిచేసుకుంది. కాలేజీ నేపథ్యంలో హృదయాన్ని కదిలించే భావోద్వేగాలతో సాగే చిత్రమిదని, యువతతో పాటు కుటుంబ ప్రేక్షకులకు కూడా నచ్చుతుందని దర్శకుడు తెలిపారు. నేటి యువత మనోభావాలకు అద్దంపట్టే చిత్రమిదని, కథలోని కొత్తదనం ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంటుందని నిర్మాతలు డి.అరుళానందు, మాథేవో అరుళానందు తెలిపారు. అదిర్బి అరుణ్, మైమ్ గోపి, ఇందుమతి, జెన్సన్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: ప్రియేష్ గురుస్వామి, సంగీతం: సిద్ధుకుమార్, దర్శకత్వం: యువరాజ్ చిన్నసామి.

## 'స్టూడెంట్' మూవీ టీజర్ చూశారా?



దివంగత శ్రీహరి కొడుకు మేఘాంశ్ హీరోగా చేస్తున్న సినిమా 'స్టూడెంట్'. విజేత పరీక్ హీరోయిన్. బెల్లం సిద్ధారెడ్డి నిర్మిస్తున్నారు. బాలు తత్వమసి దర్శకత్వం వహిస్తున్నారు. త్వరలో మూవీ థియేటర్లలోకి రానుంది. ఈ క్రమంలోనే తాజాగా టీజర్ రిలీజ్ చేశారు. దీనిబట్టి చూస్తే.. ఓ స్టూడెంట్ అనుకోకుండా రాజకీయాల్లోకి వచ్చి ఎలాంటి పరిస్థితులు ఎదుర్కొన్నాడనేది స్టోరీలా అనిపిస్తుంది. సరదాగా కాలేజ్ లైఫ్ ఎంజాయ్ చేసే స్టూడెంట్ భాను (మేఘాంశ్ శ్రీహరి).. ఆంధ్ర రాష్ట్ర సమితి పార్టీ తరపున పాలిటిక్స్‌లోకి రావడం, అందులో ఉండే ప్రమాదాలను, ఎత్తులు పై ఎత్తులను త్వరగా అర్థం చేసుకోవడం లాంటివి చూపించారు. స్టూడెంట్, రాజకీయాల్లోకి వస్తే ఈ పొలిటికల్ ఆటను ఎలా మార్చేయగలడు అనేది సినిమాలో చూపించబోతున్నారు.

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223